విశాలాంధ్ర కృష్ణా జిల్లా

టాక్టర్‌పై కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం భాగంగా ప్రతి శనివారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న శ్రమదానం కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బందితో కలిసి పరిసరాలు పరిశుభ్రం చేసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అనంతరం స్వయంగా మున్సిపల్ ట్రాక్టర్ నడిపాడు. అదేవిధంగా శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం నివారణలో భాగంగా ప్రతి శనివారం కలెక్టరేట్‌కు ఉద్యోగులందరూ నడక లేదా సైకిల్‌పై రావాలని పిలుపునిచ్చారు.

టెట్ పరీక్షకు 143 మంది హాజరు

విశాలాంధ్ర-పెడన: మండల పరిధిలోని నందమూరి వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఉదయం నిర్వహించిన టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)కు 143 మంది అభ్యర్థులు హాజరైనట్లు కేంద్రం చీఫ్ సూపరింటెంట్ డాక్టర్ బి ఆర్ ఎస్ రెడ్డి తెలిపారు.180 మందికి గాను 143 మంది హాజరయ్యారని 37 మంది ఆబ్సెంట్ అని తెలిపారు.

ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర - గుడివాడ : ప్రతి 5సం॥ల లోపు పిల్లలకు తప్పని సరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరారు. శనివారం స్థానిక ఎజికె స్కూల్ వద్ద నుండి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల మాట్లాడుతూ ప్రతి చిన్నారికి ఈ నెల 21న పల్స్ పోలియో చుక్కలు వేయిస్తే వారికి అంగవైకల్యం రాకుండ ఉంటుందన్నారు. ఆదివారం ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు జన సంచారం ఎక్కుగా ప్రాంతాలలో పల్స్ పోలియో ప్రతేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరి అరోగ్యం కోరకు ప్రభుత్వం చూచిన విధంగా ప్లాసిక్ కవర్లను నిషేందిచలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డివో బాలసుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్, తాహశీల్దార్ కిరణ్, రాష్ట్ర అర్యవైశ్య కార్పొరేషన్ ఉపాధ్యక్షుడు గోకవరపు సునీల్, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, హెల్త్, మెప్మా, సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

రూ.5 కోట్లతో దేవరకోట-కొడాలి రోడ్డు నిర్మాణం : మండలి

విశాలాంధ్ర-ఘంటసాల: రహదారుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శనివారం ఘంటసాల మండలం దేవరకోటలో స్టేట్ హైవే ప్లాన్ నిధులు రూ.5కోట్లతో దేవరకోట - కొడాలి ప్రధాన రహదారి నాలుగు కిలోమీటర్ల మేరకు నూతన రహదారి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పూజలు చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గత పాలనలో ప్రధాన రహదారుల అభివృద్ధి విస్మరించటంతో రోడ్ల గుంతల మాయంగా మారాయి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గంలోని 23 ఆర్.అండ్.బీ తారు రోడ్లకు రూ.9.49 కోట్లతో మరమ్మతులు చేసినట్లు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్ర మం పురస్కరించుకొని గ్రామస్థులతో కలిసి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, డీసీ చైర్మన్ అయినపూడి భానుప్రకాష్, డీసీ వైస్ చైర్మన్ పరిశే చలపతిరావు, కృష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్ వేమూరి సాయి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్చాంధ్రని నిర్మిద్దాం : ఎమ్మెల్యే కాగిత

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ప్రతి ఒక్కరు చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని రాబోవు భావితరాల వారికోసం స్వచ్ఛంధ్రను నిర్మించి స్వచ్ఛమైన ప్రకృతి రమణీయమైన కలుషితం లేని వాతావరణాన్ని అందిద్దామంటూ ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బంటుమిల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద ఉద్యోగులు,పుర ప్రజలతో శనివారం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ గతంలో ప్రతి ఒక్కరీ దగ్గర సొంత వాహనాలు ఉండేవి కావని, దగ్గరి ప్రాంతాలకు సైకిల్ లేదా కాలినడకన వెళ్లేవారని, దీనివల్ల మంచి ఆరోగ్యం పొందడంతో పాటు వాయు, శబ్ద కాలుష్యం లేకపోవడం వల్ల ప్రకృతికి ఎంతో మేలు జరిగిందని నాటి పరిస్థితులను ఆయన వివరించారు. పల్స్ పోలియోపై అవగాహనకల్పిస్తూ వైద్యసిబ్బంది, కూటమినాయకులతో కలసి గ్రామ పురవీధుల్లో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పవన్ కుమార్, రాష్ట్ర బీసి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ అంగర రంగనాథ్, మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ఒడుగు తులసిరావు, మండల నీటిసంఘం అధ్యక్షులు బొర్ర కాశీవిశ్వేశ్వరరావు, తాతా రాజా, జొన్నలగడ్డ కొండలరావు ,పడమట వెంకట మోహనరావు, పాలడుగుల వెంకటేశ్వరరావు, వైద్యసిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పోలియో మహమ్మారిని తరిమికొట్టడానికి రెండే చుక్కలు

విశాలాంధ్ర-కూచిపూడి : చిన్నారుల జీవితాల దరికి పోలియో మహమ్మారిని దరి చేరనీయకుండా రెండు పోలియో నివారణ చుక్కలు వేయించి చిన్నారులఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటూ చేసిన నినాదాలు పురవీధులలో మార్మోగాయి. మొవ్వ మండలంకూచిపూడి వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం శ్రీ సిద్దేంద్ర జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులతో ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో శిబిరాల ను విజయవంతం చేయాలని ర్యాలీ నిర్వహించారు. అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గర నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి చిన్నారుల జీవితాలలో వెలుగు నింపాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అవి రెడ్డి అనుపల్లవి భువనేశ్వరి, ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఆరోగ్య కార్యకర్త కే రాజా ఏఎన్ఎం జి.సమిత, సబ్ సెంటర్ సిహెచ్ఓ కే దివ్య, ఆశా వర్కర్స్ జశాంక, శ్యామల తదితరులు విద్యార్థులతో పాటు పాల్గొన్నారు.

పట్టుదలతో ఆరోగ్య జీవనాన్ని కాపాడుకోవాలి : శ్రీనివాస్

విశాలాంధ్ర-గుడివాడ : ప్రతి విద్యార్థి అరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటు జీవన్నాని కాపాడుకోవలని యోగ మిత్ర కెడివిఎన్ శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక ఏకెటిపి గర్లస్ హైస్కూల్ విద్యార్థులకు భారత్ వికాస్ పరిషత్ గుడివాడ శాఖ అధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్ శ్రీనివాస్ మాట్లాడుతూ విశ్వాసం, పట్టుదల ఆహారం, ఆరోగ్యం తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎకెటిపి హెచ్ఎం ప్రమీలరాణి, వికాస్ పరిషత్ అధ్యక్షురాలు తిరుమలశెట్టి హారిక, ప్రాజెక్టు కో-కన్వీనర్ పి.చంద్రశేఖర్, టి.శ్రీనివాస్, జ్ఞానచంద్, జి.చైతన్య, రాధకృష్ణ, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత : కమీషనర్ నజీర్

విశాలాంధ్ర -పెనమలూరు : పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, అవగాహన పెంచుకోని కాలుష్యాన్ని నివారిద్దామని మున్సిపల్ కమిషనర్ నజీర్ తెలిపారు. తాడిగడప మున్సిపాలిటీలో "సాసా కార్యక్రమం - పర్యావరణంలో అవకాశాలు" పేరుతో పర్యావరణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళా సంఘాలు, పబ్లిక్ హెల్త్ కార్మికులు, స్థానిక నాయకులు చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వాడకం తగ్గింపు, ఇంటి వద్ద వ్యర్థాలను వేరుచేసి నిర్వహించడం గురించి ర్యాలీ, హ్యూమన్ చైన్, ప్రతిజ్ఞ కార్యక్రమాలు చేశారు. మున్సిపల్ కమిషనర్, అనుమోలు ప్రభాకర్ రావు పర్యావరణ అవగాహనలో పాల్గొన్నారు. మహిళలైన షేక్ రెహానా, మహ్మద్ నూరున్నిసాను, ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ వాడకాన్ని నిషేధించిన కూరగాయల వ్యాపారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ కిరణ్, పబ్లిక్ హెల్త్ సిబ్బంది, డ్వాక్రా మహిళా సంఘ సభ్యులు, స్థానిక నాయకులు ధోనే పూడి రవి, గుంటుపల్లి శ్రీనివాస్ మరియు ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల ఆసక్తి పెంపొందించి, సుస్థిర జీవన విధానాలపై చైతన్యం కలిగించారు.

మోపిదేవిలో ఎమ్మెల్యే కాగిత

విశాలాంధ్ర-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారిని శనివారం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ దర్శించుకున్నారు. స్వామి వారి నాగపట్ట లో పాలు పోసి మూలవిరాట్ అయిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు స్వామివారి చిత్రపటం ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్నెంట్ అచ్యుత మధుసూదన్ రావు ఆలయ అర్చకులు వెంకటేశ్వరరావు, విరూప్ కుమార్ శర్మ ఫణి కుమార్ శర్మ తెలుగుదేశం పార్టీ నాయకులు జనార్దన్ రావు, రావి రత్నగిరి, గుడివాక శివరాం, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలియో నివారణకు రెండు చుక్కలు వేయించండి: చలసాని

విశాలాంధ్ర-పెదపారుపూడి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పోలియో నివారణకు రెండే రెండు చుక్కలు 0-5 సంవత్సరముల లోపు చిన్నారులకు తప్పనిసరిగా ఆదివారం వేయించాలని టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు లు ఒక ప్రకటనలో శనివారం అన్నారు. ఈ విషయమై మండలంలోని వెంట్రప్రగడ ప్రాథమిక వైద్య కేంద్రం వైద్యులు డాక్టర్ సందీప్ మాట్లాడుతూ మండలంలో 2, 295 మంది చిన్నారులకు గాను 29 పోలియో బూత్ లు ఏర్పాటు చేశామని అన్నారు. 21వ తేదీ పోలియో భూత్ లలో రెండు చుక్కలు ప్రతి చిన్నారికి వేస్తారని అన్నారు. 22, 23 తేదీలలో ఇంటి ఇంటికి వెళ్లి వైద్య సిబ్బంది మిగిలిన చిన్నారులకు వైద్య సిబ్బంది వేయనున్నట్లు ఆయన వివరించారు.

పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు : మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్‌లో శనివారం ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జాతీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కార్యాచరణ ప్రణాళిక - 2025-26లో భాగంగా కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్స్ అంశంపై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం గ్రామ పంచాయతీలను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడం, ముఖ్యంగా గ్రామ పంచాయతీల సొంత వనరుల ఆదాయాలను పెంపొందించడం పై పంచాయతీ స్థాయి అధికారులకు సమగ్ర అవగాహన కల్పించడమే. ఈ సందర్భంగా ఆస్తి పన్ను, నీటి పన్ను, డ్రైనేజ్ పన్ను, వ్యాపార లైసెన్సులు, బహిరంగ ప్రదేశాల వినియోగ రుసుములు, మార్కెట్ల అద్దెలు, ఇతర స్థానిక ఆదాయ మార్గాలపై విస్తృతంగా వివరించడమైనది. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపిడిఓ ఎండి. ఇమ్రాన్ & అధ్యక్షత వహించగా, డిప్యూటీ ఎంపిడిఓ జి.యస్.యస్. అంజనాదేవి మరియు డిప్యూటీ ఎంపిడిఓ (జిఎస్డబ్ల్యుఎస్) వి. ఎలిషా రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్‌ఎస్‌ఎ కార్యక్రమం ద్వారా గ్రామ పంచాయతీలలో పాలనా సామర్థ్యం పెరుగుతుందని, ఓఎస్‌ఆర్ పెంపు ద్వారా పంచాయతీలు స్వయంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. శిక్షణా కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్, వి.ఆర్.ఓ లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, విలేజ్ సర్వేయర్స్ పాల్గొని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వసూలు లక్ష్యాలు, బకాయిల వసూలు విధానాలు, ఆన్‌లైన్ వ్యవస్థల ద్వారా ఆదాయ వసూలు, రికార్డుల నిర్వహణ, పారదర్శకత, ప్రజలతో సమన్వయం వంటి అంశాలపై శిక్షణ పొందారు. అదేవిధంగా గ్రామ సభలు, వార్డు సభల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచి పన్నుల వసూలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీల ఆదాయ వృద్ధికి దోహదపడే విధంగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలు అమలుకు మార్గనిర్దేశం చేశారు.

సైన్స్ ఫెయిర్‌లో రాష్ట్ర స్థాయికి

విశాలాంధ్ర, కూచిపూడి : కృష్ణా జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో శనివారంనిర్వహించిన వృత్తి అంశాలలో మొవ్వ పిఎం శ్రీ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి వెళ్లిన రెండు అంశాలకు బహుమతులు లభించి రాష్ట్రస్థాయికి ఎంపికైనాయి. ఈ విషయాన్ని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిమ్మగడ్డ ఉమాశ్రీస్థానిక విలేకరులకు తెలిపారు. ఈ పోటీలకు మొవ్వ మండలం నుంచి పెదపూడి, కూచిపూడి, భట్ల పెనుమర్రు, నిడుమోలు ఉన్నత పాఠశాలల నుంచి మండల స్థాయిలో వృత్తి అంశంలో మొదటి స్థానం పొందిన అంశాలు తరలివెళ్ళాయి. జిల్లా సైన్స్ ఫెయిర్.మచిలీపట్నంలోని టీటీడీ కళ్యాణ మండపంలో నిర్వహించారు. మొవ్వ హై స్కూల్ లో ఎం వీరాంజనేయులు, సిహెచ్ లోకేష్ కుమార్ లు గైడ్ టీచర్ ద్వారా రూపొందించిన ఎలక్ట్రానిక్స్%ఢ%హార్డ్వేర్ టీం (అంశానికి)కి మొదటి బహుమతులబించగా, ఓవరాల్ పెర్ఫార్మెన్స్ ఫస్ట్ ప్రైజ్ ఎన్ రోహి హైందవి, బి రాజేశ్వరి రూపొందించినడాక్టర్ థీమ్ కు లభించింది. వీరికి కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. త్వరలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఈ అంశాలుపాల్గొంటాయని వివరించారు.

విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : స్థానిక స్టార్ కళాశాలలో డీఎస్పి సిహెచ్ రాజా ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు - అతిక్రమణలపై కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ సీఐ నున్న రాజు విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల గురించి తెలిపారు. అమలులోకి వచ్చిన మోటార్ వాహన చట్టం ద్వారా జరిమానాలు భారీగా పెరిగాయని గుర్తు చేస్తూ విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు. పట్టణంలో విద్యార్థులు, వాహనదారులు నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాద రహిత పట్టణంగా బందరును తీర్చిదిద్దడంలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ నున్న రాజు మరియు సిబ్బంది, కళాశాల నిర్వాహకులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్రగా పాఠశాలను తీర్చిదిద్దుతాం

విశాలాంధ్ర -కూచిపూడి : మొవ్వ మండలంలోని పీఎం శ్రీ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్రప్రభుత్వంకొనసాగించే లక్ష్యానికి, ఆశయాలకు అనుగుణంగా "స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర" గా తీర్చిదిద్దుతామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఆ పాఠశాలలోని సుమారు 700 మందికి పైగా విద్యార్థులు ప్రతిరోజు నిర్వహించే పాఠశాల అసెంబ్లీలో భాగంగా మూడవ శనివారం సందర్భంగా హెచ్ఎం నిమ్మగడ్డఉమాశ్రీ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేసి ప్లే కార్డ్స్‌తో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ.36 లక్షలతో హెల్త్ వెల్నెస్ సెంటరు నిర్మాణం

విశాలాంధ్ర - ఘంటసాల : లంకపల్లిలో రూ.36 లక్షలతో వెల్నెస్ సెంటరుకు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ శనివారం భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.36 లక్షలతో లంకపల్లి గ్రామాల్లో వాటర్ ట్యాంక్ వద్ద నిర్మిస్తున్నారని అన్నారు. చిటుర్పు, పాపవినాశనం, తెలుగురావు పాలెం లలో వెల్నెస్ సెంటర్లకు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. కొడాలి మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట కనకదుర్గ, మండలం టిడిపి అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, లంకపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కొమ్మారెడ్డి లీలా కృష్ణ, డిసి చైర్మన్ ఆయనపూడి భాను ప్రకాష్, వైస్ డిసి చలపతి, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, ఎండుకుదురు ఎంపీటీసీ కుమార్ రాజా, తాడికొండ చిన్నా, వీరమాచినేని ప్రసాద్, కనుమూరు సుబ్రహ్మణ్యం, కొల్లూరి పద్మారావు, టిడిపి జనసేన కార్యకర్తలు గ్రామ ప్రజలు పంచాయతీరాజ్ డిఇ, మెడికల్ ఆఫీసర్ నికిత సిబ్బంది పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర-మోపిదేవి: మోపిదేవిలోని ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి నిత్యాన్నదానం పథకానికి విజయవాడ వాస్తవ్యులు బల్లా వేణు కుమార్, మౌనిక రూ.50 వేలు. నెల్లి భాను సూర్యప్రకాష్ నిహారిక రూ.50 వేలు, దాసరి రాజేష్ రెడ్డి పావని రూ.50 వేలు ఆలయ డిప్యూటీ కమిషనర్ & ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావుకి ఇచ్చారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించారు.

పాఠశాలల్లో 'ముస్తాబు' ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి : ఆంధ్ర ప్రదేశ్.ప్రభుత్వం విద్యాలయాలలో అత్యంతప్రతిష్టాత్మకంగా చేపట్టిన"ముస్తాబు" కార్యక్రమాన్ని మొవ్వ మండలంలోప్రభుత్వ పాఠశాలల్లోశనివారంఘనంగా ప్రారంభించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు పరిశుభ్రంగా ఉంటూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనేది ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని ఆయా పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు వెల్లడించారు. ఈ సందర్భంగాపాఠశాలతరగతి గదులలో కార్నర్ లలో ముస్తాబు కిట్లనుఏర్పాటు చేశారు . దీనిలో భాగంగానే పెరసనగల్లుజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వివి సంజీవరావు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. . ఈ సందర్భంగా విద్యార్థులందరికీ కూడా పరిశుభ్రత వలన కలిగే ఆరోగ్య సూత్రాలను ఆయనతో పాటుఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

పారిశుధ్య పర్యవేక్షణ అవసరం

విశాలాంధ్ర, ఉయ్యూరు : గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిరంతర పారిశుధ్య పర్యవేక్షణ అవసరమని ఉయ్యూరు డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ రాజేష్ అన్నారు. స్వఛభారత్ స్వఛ్ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను శనివారం నిర్వహించారు ఈ సందరేగా చిన్న ఓగిరాలల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం పారిశుధ్యం పై అవగాహనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జీఎస్వి శేషగిరిరావు పిఓపిఆర్డి ఏఎస్ కోటేశ్వరావు కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. డి.ఎల్.డి.ఓ రాజేష్ స్వమిత్రా సర్వే వేగవంతం చేయాలని సూచించారు.

ఆధునికంగా డొంక రోడ్ల నిర్మాణం

విశాలాంధ్ర-ఉయ్యూరు : పెద్దఓగిరాల నుండి బొడ్డపాడు డొంక రోడ్డును నేలా స్థిరికరణను పైలెట్ ప్రాజెక్ట్ నిర్మాణ ప్రక్రియ పనిని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ బాలు నాయక్ శనివారం పరిశీలించారు. అధునిక టెక్నాలజీ తో గ్రామాల్లోని డొంక రోడ్లకు నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం ప్రయోగాత్మకంగా పెదఓగిరాల గ్రామంలో డొంక రోడ్డు నిర్మాణం చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ ఇంజనీర్ రమణ రావు , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జనార్ధన, క్వాలిటీ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుర్గ భవాని, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ శ్రీనివాసరావు, రాజశేఖర్‌రెడ్డి, మోజెష్ మరియు జూనియర్ ఇంజనీర్స్ రాజేష్, రాఘవేంద్ర రావు, ఫకీరు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, మరియు సైట్ ఇంజనీర్స్ మరియు చిన్న ఓగిరాల సర్పంచ్ కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

సహచరుడికి ఆర్థిక సహకారం

విశాలాంధ్ర-కంకిపాడు : అనారోగ్యంతో బాధపడుతున్న తమ సహచరుడు హెూంగార్డ్ రాముకు ఆపద సమయంలో ఆర్థిక సహాయం చేసి కంకిపాడు పోలీసులు తమ మానవత్వం చాటుకున్నారు. కంకిపాడు పోలీస్ స్టేషన్లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యానికి గురైన హెూంగార్డ్ రాముకు సిబ్బంది తలో చేయి వేసి 35,400 రూపాయలు అతని అందజేశారు. ఇటీవల నాగరోగ్యానికి గురైన రాముకు కాలుకు వేళ్ళు తొలగించడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం తెలుసుకున్న సిబ్బంది హార్దికశాయం చేయడం కోసం ముందుకు వచ్చి సీఐ మురళీకృష? చేతుల మీదుగా నగదు అందజేశారు. ఈ సందరేగా సిఐ మురళీకృష? ఎస్ఐ సందీప్ కాదనపు ఎస్ఐ తాతాచార్యులు పోలీస్ సిబ్బంది అభినందించారు.

వైసీపీ నేతలకు పరామర్శ

విశాలాంధ్ర-ఘంటసాల : ఘంటసాలకు చెందిన వైసిపి సీనియర్ నేత గొర్రెపాటి మధుసూదనరావు, వార్డు సభ్యులు వేమూరి రాజబాబు, పిఎసిఎస్ మాజీ ఛైర్పర్సన్ వేమూరి రత్నశేఖర్‌లు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న వీరిని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇంచార్జి సింహాద్రి రమేష్‌బాబు స్థానిక నేతలతో కలసి గొర్రెపాటి మధుసూదనరావు, వేమూరి రాజబాబు, వేమూరి రత్నాశేఖర్‌లను ఇంటికి వెళ్లి పరామర్శించారు. వైసిపి మండల అధ్యక్షులు వేమూరి వెంకట్రావు, యూత్ కన్వీనర్ వేమూరి ప్రవీణ్, నేతలు గొర్రెపాటి జగన్మోనరావు, గొర్రెపాటి గోపాలరావు, దోనేపూడి వెంకట రామకృష్ణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

26న నగరంలో సీపీఐ శతాబ్ది వేడుకలు

జయప్రదం చేయాలి : లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు

విశాలాంధ్ర-విజయవాడ: భారత కమ్యూనిస్టు పార్టీ ఈ నెల 26వ తేదీ నాటికి వంద వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నగరంలో జగనున్న వేడుకలకు పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహంగా పాల్గొనాలని సీపీఐ నగర సహాయ కార్యదర్శి లంకా దుర్గారావు పిలుపు నిచ్చారు. పార్టీ 6వ డివిజన్ కమిటీ సమావేశం స్థానిక సహాయ కార్యదర్శి కాళ్ళ శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచినా ఎర్ర జెండా మాత్రమే నిలిచిందన్నారు. అటువంటి పార్టీ అవిర్భ వించి 100సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు వేడుకలకు సిద్ధమవుతున్నారని తెలిపారు.పార్టీ ఆశయ సాధనకు తుదివరకు నిలిచినా అమరవీరులను స్మరించుకొంటూ వారి అడుగుజాడలలో నడిచేందుకు ప్రతి కార్యకర్త ప్రతినబూనాలని ఆకాంక్షించారు. నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు మాట్లాడుతూ పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను నగర సమితి ఆధ్వర్యంలో విజయవాడలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 26వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు జింఖానా గ్రౌండ్ నుండి లెనిన్ సెంటర్ వరకు వేలాది కార్యకర్తలతో మహా ప్రదర్శన ఉంటుందని అనంతరం బహిరంగ సభ నిర్వహించడం జరుగుతోందన్నారు. అదే విధంగా జనవరి 18వ తేదీన ఖమ్మంలో దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు లక్షలాది మందితో మహా ప్రదర్శన భారీ బహిరంగ సభ జరుగునున్నదని పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నగర కార్యదర్శి వర్గ సభ్యులు అప్పురుబోతు రాము మాట్లాడుతూ శత వసంత వేడుకలలో భాగంగా 26వ తేదీ ఉదయం డివిజన్‌లోని పార్టీ పతకాలను ఆవిష్కరించాలని కోరారు. ప్రధాన కూడళ్లను ఎరుపు తోరణాలతో, జెండాలతో అలంకరించడం ద్వారా పండుగ వాతావరణంలో ఈ ఉత్సవాలు జరగాలని సూచించారు. ఈ సమావేశంలో నగర కార్యవర్గ సభ్యులు ఇజ్జాడ లక్ష్మి, డివిజన్ కార్యదర్శి పడాల కనకారావు, డివిజన్ సహాయ కార్యదర్శి అలబని అసిరినాయుడు, వెలసి చిట్టాపడు తదితరులు పాల్గొన్నారు.

రేపు 'పేట'లో బైక్ ర్యాలీ

విజయవంతం చేయాలి : దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నూరు వసంతాల ముగింపు వార్షికోత్సవాల సందర్భంగా ఈనెల 22వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ, పట్టణ సమితిల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ తెలిపారు. శనివారం స్థానిక కోదాడ రోడ్డులో ఉన్న పిల్లలమర్రిభవన్లో నియోజకవర్గస్థాయి సమితి సమావేశం పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి దోనేపూడి శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 100 సంవత్సరాల ఉద్యమస్ఫూర్తితో రాజ్యాంగం, ప్రజా స్వామ్యం, లౌకికవాదం పరిరక్షణ కోసం దృఢ సంకల్పంతో పునః అంకితం అవుదామని పిలుపునిచ్చారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి చరిత్రను మననం చేసుకుంటూ, ఉద్యమాలకు శ్రీకారం చుట్టి రాజకీయ ఉనికిని బలోపేతం చేసే విధంగా ఒక ప్రణాళికను రూపొందించుకుందామని అన్నారు. 22వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ఈ బైక్ ర్యాలీ డిపో సెంటర్‌లో ఉన్న సీపీఐ కార్యాలయం వద్ద నుండి బయలుదేరుతుందని తెలిపారు. అనంతరం స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లో సభ జరుగుతుందని ఈ కార్యక్రమాలలో ఉరకలేసే ఉత్సాహంతో ప్రజలు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు బుట్టి రాయప్ప, నియోజకవర్గ కార్యదర్శి అంబోజీ శివాజీ, సహాయ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మెటికల శ్రీనివాసరావు, మండల సహాయ కార్యదర్శి భోగ్యం నాగులు, పట్టణ సహాయ కార్యదర్శి మాశెట్టి రమేష్ బాబు, వత్సవాయి మండల కార్యదర్శి షేక్ జానీ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కరిసే మధు, మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంతం శివప్రసాద్, కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతా దినోత్సవం

విశాలాంధ్ర, విస్సన్నపేట : విస్సన్నపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం వ్యక్తిగత పరిశుభ్రతా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చేతులను శుభ్రంగా కడుక్కోవటం, తల దువ్వుకుని, పరిశుభ్రమైన వాతావరణంతో పాఠశాలకు రావటంపై ఎమ్మీవో శంకర్రావు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. దుస్తులను శుభ్రంగా ఉంచుకునే విధానాలు వివరించారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మూలి సాంబశివరావు

విశాలాంధ్ర-విజయవాడ: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ నగర కార్యదర్శి మూలి సాంబశివరావు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విజయవాడ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నగరంలోని సంతకాల సేకరణ కార్యక్రమం శనివారం మొగల్‌రాజపురంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు పతాక స్థాయికి చేరుకున్నాయని పేర్కొన్నారు. దీంతో కార్మికుల శ్రమదోపిడి మాత్రమే కాకుండా కనీస పని భద్రతా కూడా కరవుతోందని అన్నారు. కార్మికులను, కార్పొరేటర్లకు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మిక లోకం ఏకకంఠంతో వ్యతిరేకించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు అప్పురుబోతు రాము, యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి చీర్ల రామస్వామి, అధ్యక్షుడు బెరవ శ్రీనివాసరావు, చల్లా వెంకటరమణ, రేడవంగు ప్రభుదాస్, దిబ్బిడి శివ , కె సింహాచలం, దిబ్బిడి లోవరాజు, పుసర్ల లక్ష్మణరావు, కాళ్ల శ్రీను తదితరులతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

'నో హెల్మెట్ - నో ఎంట్రీ'

విశాలాంధ్ర-తిరువూరు: సీపీ ఆదేశాల మేరకు పట్టణంలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పోలీసులు నో హెల్మెట్ - నో ఎంట్రీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమం సీఐ గిరిబాబు ఆధ్వర్యంలో జరగగా, సెక్టార్ వన్ ఎస్ఐ శాతకర్ణి, సెక్టార్ టూ ఎస్ఐ కృష్ణారెడ్డి, ట్రైనింగ్ ఎస్ఐతో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.తిరువూరు నియోజకవర్గ ప్రజలకు హెల్మెట్ ప్రాముఖ్యతను తెలియజేయాలనే ఉద్దేశంతో, పోలీసులంతా స్వయంగా హెల్మెట్ ధరించి తిరువూరు పోలీస్ స్టేషన్ నుంచి బైపాస్‌లోని వినాయకుడి గుడి మీదుగా చీరాల సెంటర్ వరకు, అక్కడి నుంచి తిరిగి పోలీస్ స్టేషన్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణ ప్రజల దృష్టిని విశేషంగా ఆకర్షించింది.ర్యాలీ అనంతరం పోలీసులు మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణరక్షణ సాధ్యమవుతుందని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడంతో జరిగే ప్రమాదాలు, ప్రాణనష్టాలు, ఆర్థిక నష్టాల గురించి ప్రజలకు వివరించారు. ద్విచక్ర వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.

అయిదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరి

విశాలాంధ్ర -విజయవాడ: సమష్టిగా అడుగులు వేస్తూ ఆరోగ్య ఆంధ్ర సాకారానికి కృషిచేద్దామని, పోలియో అంతమొందినా అప్రమత్తంగా ఉంటూ అయిదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిద్దామని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం ఓల్డ్ జీజీహెచ్ వద్ద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియో ర్యాలీని కలెక్టర్, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, రోటరీ, లయన్స్, ఇండియన్ మెడికల్ అసోసియన్ తదితర సంస్థల ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులకు ఆరోగ్యకరమైన బంగారు భవితను అందించాలనే ఉద్దేశంతో అప్రమత్తంగా ఉంటూ పల్స్‌పోలియో కార్యక్రమంలో ప్రభుత్వం ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 21న బూత్ స్థాయిలోనూ.. ఈ నెల 22, 23వ తేదీల్లో ఇంటింటి సర్వే ద్వారా చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. వైద్య ఆరోగ్యం, రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్, ప్రజా రవాణా, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారుల సమష్టి కృషితో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. 611 గ్రామీణ బూత్‌లు, 355 అర్బన్ బూత్‌లు, 71 మొబైల్ బృందాలు, 35 ట్రాన్సిట్ పాయింట్లతో ప్రత్యేక బృందాలు సేవలందిస్తాయన్నారు. బస్‌స్టేషన్లు, రైల్వేస్టేషన్లు తదితర చోట్ల కూడా పాయింట్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఏ ఒక్కరూ మిగిలిపోకుండా 100 శాతం ఇమ్యునజైషేన్ జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డా. ఎం.సుహాసిని, డా. హనుమయ్య (ఐఎంఏ), డా. శ్రీదేవి, డా. శరత్ (ఐఏపీ), డా. చిలకపాటి రామ్ చంద్, డా. శ్యాం ముప్ప, డా. బోడేపూడి హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిలో పారిశ్రామికవేత్త : కలెక్టర్

స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి కుటుంబంలో పారిశ్రామికవేత్తగా ఎదగడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి లక్ష్మీశ ఆదేశించారు. శనివారం జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇగ్నైట్ సెల్‌ను ఆయన సందర్శించారు. యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అందుబాటులో ఉన్న అవకాశాలతో పాటు పీఎంఈజీపీ, పారిశ్రామిక అభివృద్ధి విధానం, పీఎం విశ్వకర్మ యోజన, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వల్ల కలిగే ప్రయోజనాలు, ఆర్‌టీఐహెచ్ తదితరాలపై రూపొందించిన ప్రచార సామాగ్రిని పరిశీలించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి దార్శనికత, ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా జిల్లాను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దేందుకు అమలు చేస్తున్న కార్యక్రమాల్లో నిరంతర ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల అధికారి ఎంమధు, ఏడీ బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఘనంగా 'స్వచ్ఛఆంధ్ర-స్వర్ణాంధ్ర'

విశాలాంధ్ర నందిగామ:- స్థానిక బాబు జగజీవన్ రామ్‌భవన్‌లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ఘనంగా మున్సిపల్ కమిషనర్ లోవరాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యావరణం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని పరిశుభ్రమైన వాతావరణంలోని ఉంచాలని సూచించారు. ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం పట్లప్రజల్లో అవగాహన కల్పించలని పర్యావరణ రక్షణ పరిశుభ్రత క్యాంపులు, ర్యాలీలు నిర్వహిస్తున్నామని, ప్రజలలో మార్పు రావాలని అన్నారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లను నిషేధించాలని తెలిపారు.

నగరంలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రతి 3వ శనివారం నగరంలో నిర్వహించే స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నగరంలోని మూడు సర్కిల్స్ కార్యాలయాల్లో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాలు జరిగాయి. సర్కిల్-1 పరిధిలోని చిట్టీ నగర్ కలరా హాస్పిటల్ వద్ద జరిగిన కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర పాల్గొన్నారు. సర్కిల్-2 పరిధిలోని శాంతి నగర్ శ్రీ శారద స్కూల్‌లో జరిగిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ప్రభుదాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాసన్ పాల్గొన్నారు. సర్కిల్-3 పరిధిలోని కృష్ణలంక ఏపీఎస్ఆర్ఎం స్కూల్‌లో జరిగిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కె.షమ్మీ, ఆర్‌డిఓ కె.చైతన్య, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ గోపాలనాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, నార్త్ తహసీల్దార్ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

తమతో గుడ్డ సంచిని పెట్టుకోవాలి : మేయర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : పర్యావరణాన్ని పరిరక్షించాలంటే మనలో పరివర్తన రావాలని, ప్రతి ఒక్కరూ తమతో పాటు గుడ్డ సంచిని పెట్టుకోవాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెలా మూడో శనివారం నగరంలో నిర్వహించే స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మేయర్, కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని మనమే పరిరక్షించుకోవాలని అందుకు ప్రతి ఒక్కరూ బయటకు వెళ్లేటప్పుడు తమతో పాటు నిత్యావసర వస్తువుగా గుడ్డ సంచిని ఉంచుకుని బయట కొనుగోలు చేసే వస్తువులను ఆ సంచిలో పెట్టుకుని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించవచ్చని అన్నారు. పర్యావరణాన్ని రక్షించుకోవాలంటే మన వంతు సహాయంగా ప్రతి ఒక్కరు తమ తమ ఇళ్లల్లో మొక్కలను నాటుకోవాలని, మిద్దెలపైన కూరగాయలను పండించుకోవచ్చని, తద్వారా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా పర్యావరణం కూడా పరిరక్షింపబడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ రాబోయే తరానికి మనమివ్వగలిగే ఆస్తి ప్రకృతి వనరులని, అందుకు పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ని నిషేధిస్తూ, సుస్థిరత్వం సాధించడంలో నగరపాలక సంస్థను ఒక మోడల్‌గా ఉంచాలంటే అది భావితరాలకు మాత్రమే సాధ్యమని కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు స్ఫూర్తిని కలుగజేశారు. నగరపాలక సంస్థ పరిధిలోని మూడు సర్కిళ్ళు, అన్నీ వార్డుల్లో, ప్రతి సచివాలయాల్లో కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, అడిషనల్ కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.వెంకటనారాయణ, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జై.శ్రీనివాస్ అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు చిన్నారులకు పోలియో చుక్కలు

విశాలాంధ్ర-ఎ కొండూరు : ఈ నెల 21, 22, 23, మండల వ్యాప్తంగా పలు పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎ కొండూరు మండలం ప్రాథమిక వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డా. వేముల స్వాతి డా.దివ్య తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు ఆశావర్కర్లు అంగన్వాడీలు మెడికల్ సిబ్బంది తో డా స్వాతి డా దివ్య మాట్లాడుతూ ఈ నెల అనగా 21,22,23, తేదీలలో జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి అని అలానే మండలం లోని అన్ని గ్రామాల్లో 36 పల్స్ పోలియో బూతులను ఏర్పాటు చేశారని చెప్పారు. 21, 22, 23, తేదీలలో మండలం లోని గ్రామాల్లో కోడా ఇంటి ఇంటికి వెళ్లి పల్స్ పోలియో చుక్కలు వేసేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల పక్కా ప్రణాళికలతో ముందుకు వెళుతుంది అని ఆమె చెప్పారు. ఆశావర్కర్లు ఏఎన్ఎంలు పల్స్ పోలియో చుక్కలపై ప్రతి గ్రామంలో శనివారం అవగాహన ర్యాలీలు ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు అంగన్వాడీలు నిర్వహించారు అలానే ప్రాథమిక వైద్యశాల వద్ద మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ వేముల స్వాతి డాక్టర్ దివ్య లు పల్స్ పోలియో అవగాహన ర్యాలీని స్థానిక ఎంపీడీవో బి శ్రీనివాసరావు తో కలిసి ఈ కొండూరు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ పీటర్, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు

విస్సన్నపేటలో స్వచ్ఛతాహే సేవా

విశాలాంధ్ర, విస్సన్నపేట : విస్సన్నపేటలో శనివారం అధికారులు స్వచ్ఛతా హేసేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు ప్రాంతాల్లో మొక్కలు నాటి, స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహశీల్దారు కె.లక్ష్మీకల్యాణి, ఎంపీడీవో సిహెచ్. చిన్నరాట్నాలు, విస్సన్నపేట సర్పంచి సాధుపాటి నాగమల్లేశ్వరి, ఈవో హరికృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పారిశుధ్య సిబ్బంది చలి రక్షణ ఉపకరణాలు పంపిణీ చేశారు.

అంగన్వాడీలు సేవలు విస్తృతం చేసేందుకు స్మార్ట్‌ఫోన్లు : తాతయ్య

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. ఆ లక్ష్యంతోనే అంగన్వాడీ వ్యవస్థలో స్మార్ట్ టెక్నాలజీని ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా పనిచేస్తున్న 278 మంది ఐసీడీఎస్ సిబ్బందికి ప్రభుత్వం స్మార్ట్ ఫోన్లను అందజేస్తోందని తెలిపారు. శనివారం జగ్గయ్యపేట పట్టణంలోని ఉక్కు కళా వేదిక నందు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తాతయ్య ఐసీడీఎస్ సిబ్బందికి స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, వాటి పరిష్కారానికి తనవంతు పూర్తి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ, మున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు, పోచంపల్లి సొసైటీ చైర్మన్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, గౌరవరం సొసైటీ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, తక్కెళ్ళపాడు సర్పంచ్ కస్సర్తి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, సంగెపు బుజ్జిబాబు, పేరం సైదేశ్వరరావు, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

మిరపలో నల్ల తామర పురుగుపై సూచనలు

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం మండలం మేడూరు గ్రామమునందు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మిరప పంటను ఆశించు నల్లతామరు పురుగు యాజమాన్యంపై రైతులకు అవగాహన సదస్సు శనివారం నాడునిర్వహించారు. ఈ సదస్సులో ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా స్థానం లాం, గుంటూరు నుండి కీటక శాస్త్రవేత్త నాగేంద్ర రెడ్డి మాట్లాడుతూ తామర పురుగు ఉధృతిని నివారించుటకు రైతులు పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వీటి ఉధృతి గమనించుటకు పసుపు మరియు నీలిరంగు జిగురు అట్టలను ఏర్పాటు చేసుకొని శాస్త్రవేత్తలు సూచించిన మందులను మార్చి మార్చి వేప నూనెతో కలిపి పిచికారి చేయవలెన నీ సూచించారు. ఉద్యాన శాస్త్రవేత్త జి.క్రాంతిరేఖ మాట్లాడుతూ రైతులు కాంప్లెక్స్ ఎరువులు మోతాదుకు మించి వాడరాదని, పిందె దశలు అందించి పైరు యొక్క రోగ నిరోధక శక్తిని పెంచాలని అన్నారు. ఇంచార్జ్ ఉద్యాన అధికారి సోహైల్ అహ్మద్, ఉద్యానశాఖతో అమలయ్యే రాయితీ పథకాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు చరణ్ తేజ, ప్రతాప్, రైతులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-ఎ కొండూరు : పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు శ్రీమతి సదా భార్గవి ఐఏఎస్ తెలిపారు. ఏ కొండూరు మండలం చైతన్య నగర్ తండా సమీపంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల నందు శనివారం జరిగిన ముస్తాబు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ముస్తాబు అనే కార్యక్రమాన్ని రాష్ట్ర గిరిజన సంక్షేమ సంచాలకులు సదా భార్గవి ఐఏఎస్ లాంచనంగా ప్రారంభించి మాట్లాడుతూ ప్రతిరోజు ఐదు నిమిషాలు పరిశుభ్రతకు కేటాయించటం ద్వారా చిన్నారులకు పూర్తి ఆరోగ్యవంతులుగా మారుతారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ఆమె పేర్కొన్నారు అలానే సంక్షేమ విద్యాసంస్థల్లో విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ విద్యా ఆరోగ్యం ఆహ్లాదం వంటి అన్ని రకాల అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా సంక్షేమ పాఠశాలలో మౌలిక వసతుల రూపకల్పనకు అన్ని రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది అని అన్నారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె చెప్పారు. రాష్ట్రస్థాయి నుండి జేఎస్‌బి నివాస్ పోర్టల్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు అందిస్తున్న విద్యా బోధన మరియు ప్రగతి ఉపాధ్యాయ బోధన తీరును పరిశీలించడమే కాకుండా వసతి సముదాయము భోజనశాల వంటగది వండిన ఆహారాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు పాఠశాలకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి సంబంధించిన ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించారు. అలానే ముస్తాబు కార్నర్ వాల్ పోస్టరున్ ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం. ఫణి ధూర్జటి, ఎంపీడీవో బి. శ్రీనివాసరావు, ఎంఈఓ కేశవరావు, పాఠశాల ప్రిన్సిపల్ జి. కవిత గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా తెలయజేయునది ఏమనగా ది.23-12-2025 మంగళవారం ఉ॥11 గం॥లకు గవర్నరుపేట బ్రాంచ్ నందు 15.84 గ్రాములు,ప్రకాష్‌నగర్ బ్రాంచి నందు 318.35 గ్రాములు, రామవరప్పాడు బ్రాంచి నందు 33.04 గ్రాములు, సత్యనారాయణ పురం బ్రాంచి నందు 63.77గ్రాములు, మంగళగిరి బ్రాంచి నందు 121.63 గ్రాములు కుదవ పెట్టిన పాత బంగారు నగలు మా హెడ్ ఆఫీస్ నందు వేలం వేయబడుచున్నవి. వేలం వేయబడుచున్న నగలు వినియోగదారుల సమయం దాటిపోయి నందున, వారందరికి మా వేలం పాట ప్రకటనలు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపడం జరిగినది. వేలం పాటలో పాల్గొనే వ్యక్తి తమ అడ్రస్ ప్రూఫ్ & ఐ.డి.ప్రూఫ్ వెంటతీసుకుని రావలెను. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై నిబంధనల కొరకు దయచేసి మా హెడ్ ఆఫీసు నందు సంప్రదించగలరు.

H.O.అరుణా ఫైనాన్స్ లిమిటెడ్
డోర్ నెం. 59-2-1/2, మొదటి అంతస్తు, అమ్మ ఫంక్షన్ హాల్, అశోక్‌నగర్, విజయవాడ
సెల్: 88851 22377

ప్రకటన

నా క్లయింటు, విజయవాడ స్టెల్లా కాలేజి ప్రక్కన, కె.పి.నగర్, డో.నెం.59ఎ-11-1/2 ఫ్లాట్.నెం.56 కాపురస్తుడు పాటిబండ్ల అనీష్ రోహిత్, తండ్రి: రఘుబాబు గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది.

నా క్లయింటు వారి పూర్వీకులైన పాటిబండ్ల కుటుంబరావు గారి భార్య శేషమ్మ గారి పేరున గల ఒరిజినల్ దస్తావేజు నెం.1275/1941ను మరియు పాటిబండ్ల కుటుంబరావు గారి కుమారుడు పాటిబండ్ల బుల్లెయ్య గారి పేరున గల ఒరిజినల్ దస్తావేజు నెం.1528/1957లను తీసుకొని ఒక కవర్‌లో పెట్టుకొని తన బైక్‌పై ఫోటోస్టాట్ తీయు నిమిత్తం నిర్మలా కాన్వెంట్ రోడ్‌లోని ఫోటోస్టాట్ సెంటర్ వద్దకు వెళ్ళి చూసుకొనగా సదరు దస్తావేజుల కవరు కన్పించలేదని, ఎంత వెదికిననూ దొరకలేదని కావున సదరు ఒరిజినల్ దస్తావేజుల నెం: 1) 1275/1941 మరియు 2) 1528/1957లు ఎవరికైననూ దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు గానీ, నా క్లయింటు అడ్రస్‌కు గాని అందజేసిన యెడల తగిన పారితోషకం ఇవ్వబడును.

ఇట్లు
కిలారు జయరామ్, న్యాయవాది
పుష్పమ్మతోట, లబ్బీపేట, విజయవాడ-10
సెల్: 9440175198

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ఉపాధి హామీ పథకం యధాతథంగా కొనసాగించాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఉపాధి హామీ పథకం యథాతథంగా కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, సీపీఎం జిల్లా నాయకులు కె.నళిని కాంత్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎస్ఆర్జీఏ) పేరు మార్పు, సవరణల బిల్లుకు మోదీ ప్రభుత్వం ఆమోదం తెలపడం ద్వారా పార్లమెంటు సాక్షిగా మహాత్మా గాంధీని ఘోరంగా అవమానించారని విమర్శించారు. శనివారం స్థానిక కొత్తపేటలోని సీపీఐ జిల్లా కార్యాలయం మల్లయ్య లింగం భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పేదల ఉపాధిని దెబ్బతీయడానికి, వ్యవసాయ కార్మికులకు ఉపాధి లేకుండా చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా ఈనెల 22 దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీల అధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నిరసనల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. పార్లమెంటు సాక్షిగా గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గల మహాత్మాగాంధీ పేరును కేంద్ర ప్రభుత్వం తొలగించడం దుర్మార్గమన్నారు. జాతిపితగా పేరుగాంచిన మహాత్మాగాంధీకి దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విశేషమైన గౌరవం, కీర్తిప్రతిష్టలు ఉన్నాయన్నారు. అలాంటి మహానాయకుడి పేరు తొలగించి... మోదీ సర్కార్ దుశ్చర్యకు పాల్పడిందని విమర్శించారు. సీపీఐ నగర కార్యదర్శి ఆకీటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ 20 ఏళ్లుగా గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ కూలీలు, చేతి వృత్తిదారులు ఉపాధి పొందుతున్నారని, అది వారికి చట్టబద్ధమైన హక్కుగా కొనసాగుతోందని తెలిపారు. అలాంటి పథకానికి కేంద్ర ప్రభుత్వం వీబీజీ రామ్ జీ పేరు పెట్టడం, సవరణల ద్వారా ఆ చట్టాన్ని నిర్వీర్యం చేయడం దారుణమని విమర్శించారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించి... మిగిలిన 40శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్పడం అన్యాయమని పేర్కొన్నారు. ఇది అమలైతే ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయలేని పరిస్థితి ఏర్పడుతుందని, మొత్తంగా ఈ పథకమే నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

రేపు వామపక్ష పార్టీల నిరసన

ఒకవైపు టీడీపీ ఎంపీ లావు కృష్ణదేవరాయలు 40 శాతం రాష్ట్రాలు భరించడం కష్టమని చెబుతుండగా... మరోవైపు జనసేన ఎంపీ బాలశౌరి మాత్రం రాష్ట్రాలకు బాధ్యత ఉండాలని, 40 శాతం భరించాలని చెప్పడం... కూటమి నేతల్లోనే గందరగోళం కనిపిస్తోందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని మహాత్మా గాంధీ పేరుతో యథాతథంగా కొనసాగించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 22న నగరంలో లాలాపేట హిమనీ స్వీట్స్ సెంటర్ వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తారని, రైతులు కూలీలు కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మేడా హనుమంతరావు పాల్గొన్నారు.

నాగరాజ కుమారికి ఘన సన్మానం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సీనియర్ పెన్షనర్ ఈమని నాగరాజ కుమారికి గుంటూరు పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం జరిగింది. గుంటూరు పెన్షన్ హోంలో జిల్లా అధ్యక్షుడు కె.పిచ్చయ్య అధ్యక్షతన పెన్షనర్ డే వేడుకలు నిర్వహించారు. శనివారం 75యేళ్లు నిండిన పెన్షనర్లకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డి.వేంకటేశ్వర్లు ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు. పెన్షనర్ల సమస్యల సాధనకు అసోసియేషన్ కృషి చేస్తుందన్నారు. కె.పిచ్చయ్య మాట్లాడుతూ పెన్షనర్లకు మరింత మెరుగైన సేవలు అందిచేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. పంచాయితీ రాజ్ డిపార్టుమెంటులో నిబద్ధతతో పని చేసిన పెన్షనర్ నాగరాజ కుమారికి ఇతర పెన్షనర్లను ఘన సన్మానం చేయటం ముదావహం అన్నారు. కార్యక్రమంలో నాయకులు జి.ప్రభుదాసు, కె.కృష్ణయ్య, కుటుంబ సభ్యులు అనపర్తి శివ రంగనాథ్, అనపర్తి రవీంద్రనాథ్, కె.చంద్ర మోహన్, వానపాముల నాగేశ్వరచారి, ఈమని రామచంద్రరావు తధితరులు పాల్గొన్నారు.

మలబార్ గోల్డ్‌లో 'మైన్' డైమండ్ ప్రదర్శన

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : స్థానిక లక్ష్మీపురంలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్‌లో ఈనెల25వరకు ఏర్పాటు చేసిన 'మైన్' డైమండ్స్ ప్రదర్శనను విజేత హాస్పిటల్ డైరెక్టర్, ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ నిహారిక శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో ఉంచిన అనేక రకాల..మగువలు ఇట్టే ఇష్టపడే మైన్ డైమండ్స్ ను తిలకించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ లో ఉన్న ఆభరణాలు అనేక రకాల డిజైన్లతో ఉన్నాయని, చూసి చూడగానే కొనుగోలు చేయాలని భావం ప్రతి ఒక్కరిలో కలుగుతుందన్నారు. ఈ ప్రదర్శనలో ఉంచిన అన్ని డిజైన్లు బాగున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రదర్శన నిమిత్తం ప్రత్యేకమైన ఆఫర్లు అందుబాటులో ఉండటం చాలా సంతోషకరమన్నారు. డైమండ్ విలువపై 30 శాతం వరకు తగ్గింపు ఇస్తున్నారని, అన్ని బంగారు.. అన్ కట్, రత్నాభరణాల తరుపు చార్జీల పై 30 శాతం వరకు తగ్గింపు ఇస్తున్న నేపథ్యంలో ఈ అవకాశాన్ని ప్రతి కొనుగోలుదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. రోజు ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషులాభరణాలు ఈ ప్రదర్శనలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ది రమణారావు, స్టోర్ హెడ్ నదీర్, మార్కెటింగ్ మేనేజర్ గోపి కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

సీఐకి వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా అభినందనలు

విశాలాంధ్ర-పొన్నూరు : రాష్ట్రంలో మహిళలపై రోజురోజుకు అత్యాచార ఘటనలు ఎక్కువ అవుతున్నాయి. మహిళల మానప్రాణాలకు రక్షణ లేకుండా పోతుంది. మహిళా అభ్యున్నతికి పథకాలు తెస్తున్న ప్రభుత్వాలు మహిళల మానప్రాణాల రక్షణకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఎండీ ఖాసిం పేర్కొన్నారు. పట్టణంలో జరిగిన ఘటనపై తక్షణమే స్పందించి నిందితుడిని అరెస్టు చేసిన పొన్నూరు పట్టణ సీఐ వీరానాయక్‌కి పార్టీ తరుపున అభినందనలు తెలిపారు.

నిందితుడిని నడిపించుకుంటూ కోర్టుకు..

విశాలాంధ్ర-పొన్నూరు : వీవర్స్ కాలనీలో ఇంట్లో నిద్రిస్తున్న యువతిని ఓ యువకుడు కత్తితో బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడని అర్బన్ సీఐ వీరానాయక్ తెలిపారు. ఆ కేసులో నిందితుడు చింతలపూడి గ్రామానికి చెందిన నల్లమోతు వరకుమార్‌ను శుక్రవారం పోలీసులు నడిపించుకుంటూ కోర్టుకు తీసుకువెళ్లారు. సీఐ కథనం మేరకు కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న నిందితుడు వరకుమార్ వీవర్స్ కాలనీలో దుకాణం నిర్వహించే యువతిపై కన్నేశాడు. గురువారం రాత్రి యువతి నిద్రిస్తుండగా అర్ధరాత్రి యువకుడు ఇంట్లోకి ప్రవేశించి కత్తితో బెదిరించి యువతిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేశారు. శనివారం నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి స్థానిక కోర్టులో హాజరుపరచినట్లు సీఐ తెలిపారు.

కర్రసాములో వీఎస్ఆర్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక ఏటుకూరు రోడ్డులో గల వీఎస్ఆర్ హైస్కూల్ విద్యార్థులు కర్రసాము పోటీల్లో ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ వంగా రాజేశ్వరి అన్నారు. సిల్బం ఛాంపియన్‌షిప్‌లో ఎం.వెంకట పవన్ కుమార్ (పదో తరగతి) స్వర్ణ పతకము, ఎం.అనిల్ కుమార్ (8వ తరగతి) వెండి పతకం కైవసం చేసుకున్నట్టు తెలిపారు. ఈనాడు సైన్స్ ఫెయిర్ 2025లో 10వ తరగతి విద్యార్థిని ఎస్‌బీ షఫీయా బేగం, 8వ తరగతి విద్యార్థిని జె.లక్ష్మీ ప్రియ 'సేవ్ ఎర్త్' ప్రాజెక్టు తయారు చేసి పాల్గొన్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా అప్సా రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగా శ్రీనివాసరావు విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ కర్రసాము అనేది పురాతనమైన కళ ఈ కళ అంతరించిపోకుండా విద్యార్థులందరూ నేర్చుకోవాలని అన్నారు. గురువు జిడుగు సుబ్బారావు, కోచ్ కావటి వెంకట దగ్గర కర్రసాము నేర్చుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విసి రెడ్డి, రజియా, కమల పాల్గొన్నారు.

వైసీపీ బీసీ సెల్ ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వట్టిచెరుకూరు : వైసీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు వైసీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు తాడిబోయిన వేణుగోపాల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వైసీపీ నగర అధ్యక్షురాలు నూరి ఫాతిమా ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా స్థానిక షిరిడీ సాయి దీనజన సేవా సమితిలో అంధ విద్యార్థులకు నడుమ ఆమె కేక్ కట్ చేశారు. పండ్లు, బుక్స్ అందజేశారు. ఈ వేడుకల్లో వైసీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు సిరిబోయిన అవినాష్, జిల్లా జనరల్ సెక్రటరీ కొండా రవి, తూర్పు నియోజకవర్గ అధ్యక్షులు గుమ్మ గోపి, పశ్చిమ అధ్యక్షులు ఓలేటి అరవింద్, అనుబంధ విభాగాల అధ్యక్షులు సైదాఖాన్, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కొరిటిపాటి ప్రేమ్ కుమార్, బైరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-మేడికొండూరు : మండలంలోని పొట్లపాడు వ్యవసాయ సహకార సంఘం కార్యవర్గం శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులుగా మొక్కపాటి నాగమల్లేశ్వరరావు, డైరెక్టర్లుగా మాకినేని శేషగిరిరావు, పాశం శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని రైతుల అభ్యున్నతికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎంపికైన కార్యవర్గం తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నేడు సుప్రీం కోర్టు జడ్జి రాక

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా 21న జిల్లాకు విచ్చేస్తున్నారని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 21న జ్యుడిషియల్ అకాడమీలో జరిగే సెమినారలో న్యాయవాది పాల్గొంటారని తెలిపారు.

గాంధీజిని అవమానించడం దారుణం

విశాలాంధ్ర-పెదకాకాని : సీపీఐ, సీపీఎంల ఆధ్వర్యంలో శనివారం పెదకాకాని సీపీఐ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ(బుజ్జి), సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నన్నపనేని శివాజీలు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకం నుంచి తొలగించి వికసిత భారత్ జీ రామ్ జి బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపటం గాంధీజీని అవమానపరచటమేనన్నారు. చట్టం నుంచి మహాత్ముని పేరును తొలగించటం హేయమైన చర్య అని, పేద ప్రజలు కష్టపడి సాధించిన హక్కుపై ప్రభుత్వం దాడి చేస్తుందన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం 100 శాతం నిధులు ఇచ్చేదని కొత్త చట్టం ప్రకారం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం అని కేటాయించటం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై నిధుల భారం పడటం వల్ల పేద రాష్ట్రాలు ఈ పథకాన్ని అమలు చేయలేవని పేదలకు పనులు లేక అవస్థలు పడతారన్నారు. ఈ చట్టం వల్ల ఉపాధి హామీ పథకం క్రమంగా కనుమరుగయ్యే ప్రమాదం దాగి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి సాధించేందుకు పేద ప్రజలు కష్టపడి సాధించిన హక్కుపై ప్రభుత్వం దాడి చేస్తుందని విమర్శించారు. రైతులు వ్యవసాయ కార్మికుల మధ్య ఘర్షణ సృష్టించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. భూమిపై నియంత్రణ హక్కులు ఉన్న వారిని మెప్పించడానికి కొన్ని నిబంధనలు తెచ్చారన్నారు. వ్యవసాయ పనులకు కూలీలు అందుబాటులో ఉండేలా చేస్తామనేది పచ్చి మోసమేనన్నారు. మహాత్మా గాంధీ గౌరవార్థం ఉపాధి హామీ పథకానికి పెట్టిన పేరును శాశ్వతంగా ఉంచాలని సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించడంతో పాటు ఉపాధి కూలీలకు భద్రత కల్పించాలని వేసవి సమయంలో గుడారాలు వేయడంతోపాటు మజ్జిగ తాగునీరు ఫస్ట్ ఎయిడ్ బాక్సులు లాంటి సౌకర్యాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి, కోటిపల్లి సత్యనారాయణ, బొట్టు శ్రీనివాసరావు, సోనా రాజు, దర్శి లింగారావు, రామిశెట్టి శ్రీనివాసరావు, గోపి, సుబ్బారావు, ధనరాజు, మస్తాన్, జానీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్వోబీ వేగవంతానికి చర్యలు : మంత్రి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: శంకర్‌విలాస్ ఆర్వోబీ నిర్మాణ పనుల వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై శనివారం కలెక్టరేట్‌లోని శంకరన్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం జరిగింది. అనంతరం పెమ్మసాని మీడియాతో మాట్లాడుతూ గుంటూరు నగర రైల్వే డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. శంకర్ విలాస్ వంతెన రైల్వే ట్రాక్‌పై ఉన్న పాత వంతెన డెమోలిష్ చేసే బాధ్యతను ఓ ఏజెన్సీని అప్పగిచామని, దీనికి 6 రోజులు సమయం పడుతుందని అన్నారు. ఫ్లైఓవర్‌కు సంబంధించిన భూ సేకరణ వేగవంతం చేస్తామని తెలిపారు. భూసేకరణ తర్వాతే పనులు ప్రారంభించాల్సి ఉంటుందన్నారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ గుంటూరు పరిసర ప్రాంతంలో నిర్మించబోతున్న వంతెనలు అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్టు చెప్పారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సమస్యలను గుర్తించడమే కాకుండా సమస్యలకు గల కారణాలు, వాటి పరిష్కారాలకు ఉన్నటువంటి అవకాశాలను క్షుణ్ణంగా పరిశీలించి పనులు చేయించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ పులి శ్రీనివాసులు, జేసీ శ్రీవాస్తవ, డీఆర్వో ఖాజావలి, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

నేడు ప్రీమియర్ లీగ్ సీజన్-4కు శ్రీకారం

విశాలాంధ్ర-మంగళగిరి : ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరి ప్రీమియర్ లీగ్(ఎంపీఎల్) సీజన్-4 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమం నేడు ఉదయం 8.30 గంటలకు మంగళగిరి బోగి ఎస్టేట్‌లోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో ఘనంగా జరగనుంది. ముఖ్యఅతిథులుగా నారా బ్రాహ్మణి, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, రాజ్యసభ సభ్యులు సాన సతీష్, సినీ హీరో సిద్ధార్థ్ నిఖిల్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

హ్యాండ్ వాష్ ప్లాట్ ఫామ్స్ ప్రారంభం

విశాలాంధ్ర-దుగ్గిరాల: జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం హ్యాండ్ వాష్ ప్లాట్ ఫామ్స్ ను ప్రారంభించారు. రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం, బిజిఆర్ మైనింగ్ ఇన్ఫ్రా హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాలలో 33 టాప్స్ నిర్మాణం జరిపి ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీజీ డాక్టర్ ఎస్.వి.రాంప్రసాద్ హాజరై తొలుత పాఠశాల ప్రాంగణంలో ఉన్న సరస్వతి విగ్రహానికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. తదుపరి శిలాఫలకాన్ని ఆవిష్కరించి, ట్యాప్స్‌ను ప్రారంభించారు. డిఎస్ఆర్ మైనింగ్ సభ్యులు విసిరెడ్డి బాలకోటిరెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు, కార్యదర్శి గుమ్మడి వెంకట నారాయణ, ఈదర వెంకటపూర్ణచంద్రరావు, జూబ్లీ హిల్స్ అధ్యక్షులు పంగులూరి కళ్యాణ్, దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ తదితరులు పాల్గొన్నారు.

కులు, మతాలకతీతంగా జరుపుకునే పండుగ 'క్రిస్మస్': దేగల



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ జరుపుకునే పండుగ 'క్రిస్మస్' పండుగ అని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఐడీసీ)చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. స్థానిక లాడ్జిసెంటర్‌లోని ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్‌లో 'సెమీ క్రిస్మస్' వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపీ ఐడీసీ చైర్మన్ దేగల ప్రభాకర్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చేసుకునే అతి పెద్ద పండుగ క్రిస్మస్ పండుగ అని అన్నారు. క్రీస్తు ఆశీస్సులు మనందరికీ ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రపంచమంతా చేసుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని పేర్కొన్నారు. ఏసుక్రీస్తు చూపిన బాటలో మనమంతా నడవాలని, సర్వమానవాళి సుఖ సంతోషాలతో ఉండాలని ప్రభువైన ఏసుక్రీస్తును ప్రార్థిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

కేరళలా పేదరిక నిర్మూలనకు కృషి జరగాలి: వల్లంరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కేరళను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రప్రభుత్వం నిరుపేదలను గుర్తించి వారిని పేదరికం నుంచి విముక్తులను చేయాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి కోరారు. గుంటూరు సమీపంలో గల నాయుడుపేట డంపింగ్ యార్డ్ వద్ద చెత్త ఏరుకుంటూ నివసిస్తున్న 50 కుటుంబాలకు నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు, ప్లేట్ల వితరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళలో ప్రతి నిరుపేద కుటుంబానికి నాలుగు సంవత్సరాల వ్యవధిలోనే ఆహార భద్రత, నివాసాలు, విద్య, వైద్య సదుపాయాలు కల్పించి కటిక దారిద్ర్యం నుండి 64 వేల కుటుంబాలను విముక్తులను చేసి దేశానికే ఆదర్శంగా ఆ రాష్ట్రం నిలచిందన్నారు. మనం రాష్ట్రంలో ఉన్న దాదాపు 20 లక్షల నిరుపేద కుటుంబాలను దారిద్ర్యం నుండి విముక్తి చేయాలని కోరారు. నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు జలీల్ అహ్మద్ మాట్లాడుతూ ఆధార్, రేషన్, ఓటర్ లాంటి గుర్తింపు కార్డులు లేకుండా డంపింగ్ యార్డ్ ప్రక్కన చెత్త ఏరుకుంటూ జీవిస్తున్న 50 కుటుంబాల పరిస్థితులను గమనించి వారి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. నీటి వసతి, కరెంటు, మరుగు దొడ్లు లాంటి కనీస సౌకర్యాలు లేకుండా కేవలం గుడారాలలో జీవిస్తున్న వాళ్లని అభివృద్ధి చేయడమే ప్రాధాన్యత అంశంగా ప్రభుత్వాలు కృషి చేయాల న్నారు. నేస్తం సహ వ్యవస్థాపకులు టి.ధనుంజయ రెడ్డి ప్రసంగిస్తూ త్వరలో గుంటూరు నగరంలోని పౌర సంస్థల ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి డంపింగ్ యార్డ్ వద్ద చెత్త ఏరుకొని జీవిస్తున్న 50 కుటుంబాల దుర్భర పరిస్థితులను వివరిస్తామని, వారికి స్వచ్ఛంద పౌర సంస్థలు అండగా ఉంటాయని తెలిపారు. కె.బి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె.బాలరాజు, నేస్తం ఫౌండేషన్ అందించిన దుప్పట్లను, ప్లేట్లను ఆయా కుటుంబాలకు అందేలా సహకరించారు. నేస్తం ప్రతినిధులు దంటు సాంబిరెడ్డి, కె.రమణ పాల్గొని సేవలందించారు.

ఉపాధి హామీ కొత్త చట్టాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర-దుగ్గిరాల: గ్రామాల్లో పనులు లేక వలసలు వెళ్తున్నవారిని నివారించడానికి ఆకలి, పస్తులు లేకుండా ఐదేళ్లు కడుపు నింపుకోవడం కోసం ఆనాడు కమ్యూనిస్టు పార్టీలు 20 సంవత్సరాలు కష్టపడి పోరాటాలు చేసి మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకాన్ని సాధించాయని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వర రావు అన్నారు. మండల కేంద్రమైన దుగ్గిరాల శివా లయం సెంటర్లో శనివారం వామపక్షాల అధ్వ ర్యంలో గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కోట్ల మందికి హామీ లేకుండా గ్యారెంటీ అనే అంశాన్ని కాలరాశి, జాతిపిత మహాత్మా గాంధీ పేరు స్థానంలో జి రాంజీ పేరుతో తెచ్చిన నూతన చట్టం వల్ల 20 కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. 2005 ఉపాధి హామీ చట్టం అమలు జరిగిన చోట గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనతో పాటు, సామాజిక న్యాయం, ఆర్థిక స్వాతంత్రంతోపాటు భూస్వామ్య వర్గాలతో బేరమాడే శక్తి పేదలకు కల్పించింది. లక్షలాది ఎకరాల పేదల భూమి అభివృద్ధి జరిగింది. కరోనా సమయంలో దేశమంతా చిన్న భిన్నమైన గ్రామీణ ఉపాధి హామీ చట్టం కోట్లాది మందికి ఉపాధి చూపించి అన్నం పెట్టింది. ఆంధ్రప్రదేశ్లో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించింది. గ్రామీణ పేదల కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. దుగ్గిరాల మండల సీపీఐ కార్యదర్శి షేక్ కరిముల్లా, నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ శివయ్య, కొండ సత్యానంద, జెట్టి బాలరాజు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

యువత గ్రీన్ స్కిల్స్‌పై దృష్టి సారించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: యువత గ్రీన్ స్కిల్స్‌పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యావరణంలో అవకాశాలు అనే థీమ్‌తో స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శనివారం వివిధ సంస్థలు, విద్యా సంస్థలు ప్రదర్శనలు ఏర్పాటు చేశాయి. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల ఒక థీమ్‌తో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తారని చెప్పారు. విద్యార్థులు గ్రీన్ స్కిల్స్, గ్రీన్ అవకాశాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. పర్యావరణ హిత విధానాన్ని కాపాడాలన్నారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ పర్యావరణంలో అవకాశాలపై ప్రభుత్వం, బ్యాంకులు, సాంకేతిక సంస్థలు ఇచ్చే సహకారం అందిపుచ్చుకొని విజయవంతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీలా, అధికారులు పాల్గొన్నారు.

నేడు పల్స్ పోలియో కార్యక్రమం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పోలియో బూత్‌కు చిన్నారులకు తీసుకురండి.. రెండు పోలియో చుక్కలు వేయించండి అని తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ఈ నెల 21న పల్స్‌పోలియో సందర్భంగా కలెక్టర్ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ అయిదు సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి రెండు పల్స్‌పోలియో చుక్కలు వేయించాలన్నారు. రెండు చుక్కలు నిండు ప్రాణాలను జీవితాంతం కాపాడతాయని అన్నారు. డీఎంఅండ్‌హెచ్‌వో కె.విజయలక్ష్మి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి శ్రావణ బాబు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో యువకుడి హత్య

విశాలాంధ్ర-తాడేపల్లి : పట్టణంలోని అంజిరెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న ఇళ్లచెరువు వెంకట్(32) మృతదేహం సమీపంలోని అరటి తోటలో శనివారం గుర్తించారు. గుంటూరు నగరానికి చెందిన వెంకట్ తొమ్మిది సంవత్సరాల క్రితం తాడేపల్లి వచ్చి అంజిరెడ్డి కాలనీలో నివాసం ఉంటూ ఆటో డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే ఇతని మృతదేహం పంట పొలాల మధ్యలో ఉన్నట్లు ఓ రైతు శనివారం గుర్తించి తాడేపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సంఘటనా స్థలానికి వెళ్ళిన పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి చనిపోయిన వ్యక్తి ఆటో డ్రైవర్ ఇళ్లచెరువు వెంకట్‌గా గుర్తించారు. వెంకట్ తండ్రి ఫిర్యాదు మేరకు సీఐ వీరేంద్ర బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థుల ప్రతిభ పెంపులో 'డీపీఎస్' విశేష కృషి: మంత్రి నాదెండ్ల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అమరావతి రోడ్డులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో 'ప్రతిష్ట' అనే శీర్షికతో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డీపీఎస్)వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా సాంప్రదాయ దీప ప్రజ్వలన జరిగింది. అనంతరం వైభవోపేతమైన సాంప్రదాయ కార్యక్రమాలు కనులవిందుగా కొనసాగాయి. విద్యార్థులు ప్రదర్శించిన వినోదాత్మక నృత్యాలు, గీతాలు చూపరులను మంత్ర ముగ్దుల్ని చేశాయి. సాంస్కృతిక కార్యక్రమాలు భారతదేశపు వారసత్వ సంపదను ప్రతిబింబించేలా ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతలు ప్రదానం చేశారు. రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను పెంపొందించటంతో పాటు సాంస్కృతిక విలువలను కాపాడటంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చేస్తున్న కృషి అమోఘమని కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపల్ రత్నమాల మాట్లాడుతూ విద్యారంగంలో అద్భుతమైన మైలురాళ్లను ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అధిగమిస్తుందని అన్నారు. సాంస్కృతిక, క్రీడా రంగాలలోనూ తమ ప్రతిభను నిరూపించుకుంటున్నట్లు తెలిపారు. విద్యాభివృద్ధిలో సంపూర్ణతకే తమ పాఠశాల ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రో.వైస్ చైర్మన్ చుక్కపల్లి రమేష్, దక్షిణ కొరియా కౌన్సిల్ జనరల్, ట్రస్టీ చుక్కపల్లి సురేష్, డైరెక్టర్లు చుక్కపల్లి రాకేష్, చుక్కపల్లి ప్రియాంక, అకడమిక్ అండ్ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ ఉషారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **VUDUMULA SREEDHAR REDDY** (Old Name), S/o. **VUDUMULA RAJASEKHAR REDDY**, resident of D.No:6-37/C, Rama Mandhiram Street, Kotha Reddy Palem, Chebrolu Mandal, Guntur District-522212, A. P. I have changed my name as **VUDUMULA SRIDHAR REDDY** (New Name) S/o. **VUDUMULA RAJASEKHAR REDDY**. Hereafter my name is known as **VUDUMULA SRIDHAR REDDY** (New Name) S/o. **VUDUMULA RAJASEKHAR REDDY**.

దస్తావేజు పోయినది

గుంటూరు జిల్లా, పెదనందిపాడు మండలం మరియు గ్రామం, డోరు నెం.6-17ఎ కాపురస్తులు నూర్‌బాషా ఖాదర్ సాహెబ్ గారి కుమారుడు **నూర్‌బాషా చిన సైదులు అలియాస్ సైదులు** (సెల్:97054 76708) అను నేను తెలియజేయునది ఏమనగా- నా పేరిటకు రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం. **1594/1997 (మార్టూరు సబ్ రిజిస్ట్రారు ఆఫీసు)** ఒరిజినల్‌ను నేను ది.**27-11-2025**న పెదనందిపాడు నుండి కొమ్మూరు మీదుగా కాకుమానుకు ఆటోలో వెళ్లుచుండగా కొమ్మూరు వద్ద ఎక్కడో పోయినది. ఎవరికైనా సదరు దస్తావేజు దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

దావా సమను

మహారాజశ్రీ గుంటూరు 4వ అడిషనల్ సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ వారి కోర్టులో ఓ.యస్.340/2013

1) పచ్చా సాంబశివరావు
2) దుప్పటి శ్రీనివాసరావు ...వాదులు

మరియు

1) నెమలికంటి ఆనందరావు (డైడ్)
2) వల్లభనేని శివ ప్రసాద్ (డైడ్)
3) వల్లభనేని భూసాయి లక్ష్మి ...ప్రతివాదులు

మరియు 7 గురు ప్రతివాదులు

టు

5వ ప్రతివాది

ముమ్మనేని నాగవల్లి, భర్త. రాజేష్, తండ్రి.(లేట్) వల్లభనేని శివ ప్రసాద్, హిందువు, వయస్సు: 36 సం.లు గృహిణి, డోరు నెంబర్ 3/5 లైను, గురుదత్త వీధి, విద్యానగర్, గుంటూరు టౌన్, గుంటూరు, గుంటూరు జిల్లా.

పై వారికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీ వగైరాలపై వాదులు దావా షెడ్యూలు ఆస్తికి సంబంధించి హక్కుదారులుగా గుర్తించమని కోరుతూ పై కోర్టులో దావా చేసి దావాతో పాటు దావా షెడ్యులు ఆస్తుల అనుభవమునకు ఆటంకము కలుగజేయకుండా పర్మినెంట్ ఇన్ జంక్షన్ కోరుచూ దావా చేయగా దావాలో మీ నోటీసు నిమిత్తం ది.06-01-2026వ తేదీకి వాయిదా అయినది. గాన వాయిదా రోజున ఉదయం గం.10.30 ని.లకు మీరు స్వయంగా గాని, లేక ప్లీడర్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై అక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల మీ పరోక్షమందు దావా తీర్మానము జరుగుననితెలుసుకొనగలరు.

వాయిదా ది.06-01-2026వ తేదీన (కోర్టు వారి అనుమతితో)

నోట్ : ఈ ప్రకటన దాఖలు చేయు నిమిత్తం ది.06-01-2026వ తేదీ అయి వున్నది.

సం/-

సత్తెనపల్లి, తేది:13-12-2025 — డి. బాపయ్య చౌదరి, వాదుల తరపు అడ్వకేటు

ప్రచురణ నిమిత్తము

నాక్లయింటు అయిన గుంటూరు సిటీ నగరం పాలెం, 6వ లైను, శ్రీనివాసరావు తోట, అచ్చయ్య డాబాల సెంటరు, మున్సిపల్ డోర్ నం.25-15-371రు కాపురస్తుడు లేటు జుజ్జూరు శ్రీనివాస రావుగారి కుమారుడు జుజ్జూరు మస్తాన్ రావు@బాబ్జీ యొక్క సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు యొక్క కుటుంబ ఆస్తి అనగా లేటు జుజ్జూరు మస్తాన్ రావు, తండ్రి చలమయ్య తన స్వార్జితముగా సంపాదించిన ఆస్తికి చెందిన గుంటూరు డిస్ట్రిక్ట్, గుంటూరు సబ్.డిస్ట్రిక్టు గుంటూరు కార్పొరేషన్ ఏరియాలో చేరిన శ్రీనివాసరావు పేట Old Ward No.17, New Ward No.22, Block No.18, T.S.No.515, దస్తావేజు నం.5091/1970, dated: 19-11-1970 సదరు లేటు జుజ్జూరు మస్తాన్‌రావు గారు ఇంటస్టేట్‌గా మరణించి నందున ఆయన ఆస్తికి 1)సుగ్గుల చిరంజీవి బాబు, తండ్రి లేటు గురవయ్య, 2)సుగ్గుల ప్రసాదు, తండ్రి సుగ్గుల చిరంజీబాబు, 3)సుగ్గుల జనార్దన్‌గుప్తా@జనార్దన్,తండ్రి సుగ్గుల చిరంజీబాబు, 4)కొల్లిపర శ్రీదేవి, భర్త విజయ కుమార్, 5) కొత్త సావిత్రి, భర్త లేటు సత్యనారాయణ, 6)జుజ్జూరు లక్ష్మి @గోవిందమ్మ, భర్త లేటు శ్రీనివాస రావు, 7) కోట స్రవంతి, తండ్రి లేటు శ్రీనివాసరావు, భర్త సురేష్, 8)జుజ్జూరు వీరస్వామి గుప్తా, తండ్రి జుజ్జూరు మస్తాన్‌రావు, 9)పసుమర్తి అలివేలు మంగ తాయారు, W/o.శ్రీనివాసరావు, 10)జుజ్జూరు సూర్యప్రకాష్, తండ్రి లేటు మస్తాన్ రావు వారలు ముఖ్య వారసులు అయివున్నారు సదరు పై నంబరు గల ఒరిజినల్ దస్తావేజు డాక్యు మెంటు గల కవరును తీసుకొని ది.16-12-2025 జీరాక్సు కాపీలను తీయించు నిమిత్తము సదరు జుజ్జూరు మస్తాన్ రావు@బాబ్జీ, తండ్రి లేటు శ్రీనివాసరావు, తీసుకొని తన ఇంటినుండి శ్రీనివాసరావు తోట మెయిన్ రోడ్‌కు వెళ్ళి ఫోటో స్టాట్ కాపీలు తీయించుకొనుటకు తన మోటార్ వాహనముపై వెళ్ళుచుండగా పైతెల్పిన ఒరిజినల్ డాక్యుమెంటు మరికొన్ని పేపర్లు కవరు మార్గ మధ్యములో జారీపడిపోయినది.సదరు దస్తావేజు పోయిన విషయము చుట్టుప్రక్కల ఎంత విచారించిననూ వాటి ఆచూకీదొరకలేదు. కావున పై నంబరు గల దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల నాకుగాని, నాక్లయింటు అయిన జుజ్జూరు మస్తాన్ రావు@బాబ్జీ సెల్ నెం.9347693037 రుకు గాని అందజేసినవారికి తగిన పారితోషికము ఇవ్వబడును. అట్లుగాక సదరు దస్తావేజును ఉపయోగించి ఏవిధమైన అన్యాక్రాంతములు చేసినయెడల నాక్లయింటు తీసుకొనే సకల చర్యలకు తత్సంభిత వారు బాధ్యులు అగుదురు.

నాగుసూరి మల్లిఖార్జున రావు
న్యాయవాది, గుంటూరు. సెల్ : 8639198472

తండాలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాష్ట్రంలో ఉన్న 500 జనాభా గల గిరిజన తండాలను, ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించాలని సీపీఐ అనుబంధ ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ కూటమి ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ కార్యాలయంలో శనివారం మీడి యాతో మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోని ప్రధానం మాచర్ల వినుకొండ పెదకూరపాడు నియోజకవర్గాల్లోని పలు మండలల్లో 500 వందల పైచిలుకు జనాభా ఉన్నారని, అటువంటి మండలాలను పంచాయ తీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గిరిజన తండాలు అభివృద్ధి చెందడం లేదన్నారు.ప్రధాన గ్రామాలకు శివారుగా ఉన్న తండాలు దూరంగా అటవీ ప్రాంతంలో ఉండుటచేత విద్యకు, వైద్యానికి రవాణాకు రోడ్డు సౌకర్యాలు లేక త్రాగునీటి వసతి లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయన్నారు. ఎన్నికల్లో ఓట్లు వేయించుకోని శివారు తండాలను పాలకులు గాలికి వదిలేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా 500 జనాభా పైచిలుకు గల తండాలను వెంటనే సర్వే జరిపించి పంచాయతీలుగా గుర్తించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఈ విషయమై తగు న్యాయం జరిగే వరకూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ బి.రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర దినోత్సవం

విశాలాంధ్ర-కారంపూడి: మూడో శనివారం సందర్భంగా మండలం లోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛ్ ఆంధ్ర దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ నెల ప్రత్యేక అంశమైన పర్యావరణంలో అవకాశాలు పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన స్వచ్ఛ ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఎంపీడీవో గంట శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో చెత్తను సక్రమంగా సేకరించి తడి, పొడి చెత్తను వేరు చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, స్వచ్ఛభారత్ ఎంసీఓ సుబ్బారావు, హౌసింగ్ ఏఈ బాబురావు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

స్వచ్ఛ వినుకొండ లక్ష్యంగా ముందుకు సాగుదాం

చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

విశాలాంధ్ర - వినుకొండ : పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని స్థాపించుకోవచ్చని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసన సభ్యులు జీవీ ఆంజనేయులు తెలిపారు. వినుకొండ నియోజకవర్గం శావల్యాపురం మండల పరిషత్ కార్యాలయం నందు శనివారం జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్ర మానికి ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ. స్వర్ణాంధ్రలో భాగంగా వినుకొండ పరిసరాలను పరిశుభ్రం చేయించి స్వచ్ఛ వినుకొండకు తీర్చిదిద్దుటమే లక్ష్యమని, అందుకు ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత అంటే ప్రభుత్వం లేదా పారిశుద్ధ్య కార్మికుల బాధ్యత అనే ఆలోచనను పక్కనపెట్టి పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారనే భావన పెంపొందించుకోవాలని కోరారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర-స్వచ్ఛ్ ఆంధ్రకు బాటలు వేస్తున్నారని, ప్రజలందరూ సహకరించి ఆరోగ్య అంధ్రను సాధించాలన్నారు. గత వైసిపి ప్రభుత్వ అసమర్థత పాలనతో రాష్ట్రవ్యాప్తంగా 85 లక్షల టన్నుల చెత్త పేరుకు పోయిందని, చెత్త పన్ను వసూలు చేసి చెత్తను తొలగించకుండా చెత్త ప్రభు త్వంగా చరిత్రకెక్కిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రాష్ట్రంలో పేరుకు పోయిన లక్షల టన్నుల చెత్తను తొలగిస్తూ ఇప్పటికీ 90 శాతం పూర్తి చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 11.75 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టి అక్క చెల్లెమ్మల ఆత్మగౌరవాన్ని పరిరక్షించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలిారు. నాడు జగన్మోహన్ రెడ్డి పచ్చని చెట్లను నరికే సంస్కృతి తెస్తే నేడు చంద్రబాబు పర్యావరణాన్ని కాపాడేందుకు రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది మొక్కలను నాటేందుకు ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను ఒక ఉద్యమ స్ఫూర్తిగా తీసుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకునే విధంగా మన పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. చెత్త సేకరణ వాహనాన్ని ఆయన ప్రారంభిం చారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి..

ఈనెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. పుట్టిన శిశువు నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించుకుందామని తెలిపారు. ప్రతి ఒక్కరూ చిన్నారులను పోలియో కేంద్రాల వద్దకు తీసుకువెళ్లి పోలియో చుక్కలు వేయించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సైబర్ నేరాన్ని ఛేదించిన ఎస్సై

మార్కెట్ యార్డ్ చైర్మన్ చొరవతో బాధితునికి నగదు అప్పగింత

విశాలాంధ్ర - వినుకొండ : సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి బాధితుడు పోగొట్టుకున్న నగదును కేవలం 10 రోజుల్లోనే రికవరీ చేసిన అయినవోలు ఎస్సై కృష్ణారావు సమర్థతను చాటుకున్నారు. నూజెండ్ల మండలం దాట్లవారిపాలెం గ్రామానికి చెందిన ఓగిపోయిన గోపి అనే వ్యక్తి గేదెల కొనుగోలు నిమిత్తం ఒక ప్రైవేట్ బ్యాంకులో లోన్ తీసుకోగా, ఆ మొత్తం అతని ఖాతాలో జమ అయింది. అయితే, నగదు తీసు కోవడానికి బ్యాంకుకు వెళ్లిన గోపికి, తన అకౌంట్‌లో డబ్బులు లేవని, ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు యూపీఐ ద్వారా ఆ సొమ్మును కాజేసినట్లు తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యాడు. బాధితుడు ఈ విషయాన్ని వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళి యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి బాధితుడిని వెంటబెట్టుకొని అయినవోలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్సై కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఆయన సానుకూ లంగా స్పందించి, ఈ సైబర్ నేరాన్ని సవాలుగా తీసుకున్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు చేపట్టిన ఎస్సై, కేవలం పది రోజుల్లోనే నేరాన్ని ఛేదించి బాధితుడి నగదును రికవరీ చేశారు. శనివారం పోలీసు స్టేషన్‌లో బాధితుడు గోపికి ఆ నగదును అందజేశారు. సకాలంలో స్పందించి తనకు న్యాయం చేసిన ఎస్సైకి, సహకరించిన మార్కెట్ యార్డ్ చైర్మన్‌కు బాధితుడు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు లేదా ఓటీపీలు ఎవరికీ షేర్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మోతడక వీరాచారి, నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెనగండ్ల యోగేశ్వరరావు , తలార్లపల్లి తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు గుడిపూడి యేసురత్నం పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్‌పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - వినుకొండ : మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర పర్యావరణ రంగంలో అవకాశాలు థీమ్‌తో శ్రీ ఆదిత్య స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నివాసాల ద్వారా ఉత్పన్నమయ్యే వ్యర్థాలను వనరులుగా ఉపయోగిస్తూ స్వయం ఉపాధి వాణిజ్య అవకాశాల పెంపు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఉషోదయ సోలార్ అండ్ అగ్రి వారి సహకారంతో విద్యార్థులకు సోలార్ విద్యుత్ గురించి ఫీల్డ్ విజిట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సోలార్ ప్యానెల్స్ సూర్యరశ్మి నుండి ఉచిత, పునరుత్పాదక విద్యుత్‌ను ఉత్పత్తి చేసి, నెలవారీ కరెంట్ బిల్లులను తగ్గించడంలో 70-80 శాతం వరకు ఆదా అవుతాయన్నారు. ఇవి కాలుష్య రహితమైనవి, తక్కువ నిర్వహణ ఖర్చుతో కూడుకున్నవని అన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ మాట్లాడుతూ. సోలార్ స్వచ్ఛమైన శక్తి వనరు దీని వల్ల బొగ్గు, గ్యాస్ వంటి ఇంధనాల అవసరం ఉండదని, ఫలితంగా గాలి కాలుష్యం మరియు గ్రీన్ హౌస్ వాయువుల విడుదల తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షకీలా దస్తగిరి మాట్లాడుతూ. పర్యావరణ పరిరక్షణ కోసం మన వంతు బాధ్యతగా పర్యావరణాన్ని హాని చేయకుండా కాలుష్యాన్ని నివారించడం కోసం మొక్కలను నాటడం, తడి చెత్త పొడి చెత్త వెరుచేయడం,సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బదులు క్లాత్ మరియు జూట్ బ్యాగ్స్ వాడటం, తడి చెత్తతో హోమ్ కంపోస్ట్ తయారు చేయడం వంటివి అలవాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా పర్యావరణానికి మేలు చేసే వాటిని ఆవిష్కరిస్తూ,వాటి సుస్థిర అభివృద్ధి కోసం కృషి చేయాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరం శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ సీనియర్ న్యాయవాది, ప్రజా నాయకులు పి.సైదారావు ,మాజీ కౌన్సిలర్ వాసిరెడ్డి హనుమంతరావు, ఉషోదయ సోలార్ అండ్ అగ్రి సంస్థ వారు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, శానిటరీ సెక్రటరీలు, మేస్త్రీలు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది ,32 వార్డ్ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ పాఠశాలకు టీవీ అందజేత

విశాలాంధ్ర- మాచవరం: మండలంలోని మొర్జంపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ కు స్నేహ హస్తాలు ఫౌండేషన్ సభ్యులు శనివారం ఆండ్రాయిడ్ టీవీని అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ స్నేహ హస్తాలు సమస్త వారు చెప్పిన విధంగా నెల రోజుల్లో పాఠశాలకు టీవీని అందజేసినందుకు వారిని అభినందించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులను కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ మాట్లాడుతూ స్నేహ హస్తాలు ఫౌండేషన్ వారికి ఎంతో రుణపడి ఉన్నామని పరిచయాలు వెలకట్టలేని కొనియాడుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర - నరసరావుపేట : నేస్తం" ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని ఎస్ ఎస్ ఎన్ కాలేజీ ఆడిటోరియంలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి ఎల్‌వి ప్రసాద్ నేత్రాలయం (ధూళిపాల) వైద్యులు ఉచితంగా నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారని, అవసరమైన వారికి మందులను, ఆపరేషన్లను ఉచితంగా నిర్వహిస్తారని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

క్రీడల్లో ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-ఈపూరు: విద్యార్థి జీవితంలో చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడలు కేవలం పతకాలు గెలవడానికి మాత్రమే కాకుండా జీవితంలో క్రమశిక్షణతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రేరణగా నిలుస్తాయని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాలలో బీపీఈడి ప్రథమ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న ఏ. కార్తికేయ ఈనెల 18, 19 తేదీలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టర్ ఎల్.బి. ఇండోర్ స్టేడియంలో, చలపతి ఇంజనీరింగ్ కాలేజ్ (లాం) ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ కళాశాలల బ్యాడ్మింటన్ పోటలలో ప్రతిభ కనబర్చి విజయం సాధించాడు. కార్తికేయ, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పురుషుల బ్యాడ్మింటన్ జట్టుకు ఎంపికయ్యాడు. 2026 జనవరి 3 నుండి 6వ తేదీ వరకు కేఎల్ యూనివర్సిటీ, వడ్డేశ్వరంలో జరగనున్న దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు శనివారం తెలిపారు .విజయానికి గుర్తింపుగా ఎంపికైన విద్యార్థి ఏ.కార్తికేయను కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు, డైరెక్టర్ దరువురి శ్రావ్య, అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, సిహెచ్. అరవింద్, ఎం.దాసు, ఏ.సాయి ప్రసాద్ తదితరులు అభినందించారు.

డిప్యూటీ ఎంపీడీఓ ప్రసాద్ బాధ్యతలు

విశాలాంధ్ర-దుర్గి: మండల డిప్యూటీ ఎంపీడీవో (జీఎస్ డబ్ల్యూఎస్)గా టీవివి ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. చేబ్రోలు మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన ప్రసాద్ పదోన్నతిపై దుర్గి డిప్యూటీ ఎంపీడీవోగా నియమితులయ్యారు. ప్రభుత్వం ఇటీవలే గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాల పర్యవేక్షణ కోసం పంచాయతీ అధికారులు, కార్యదర్శులను పదోన్న తులపై డిప్యూటీ ఎంపీడీవోలుగా నియామకం చేపట్టిన సంగతి తెలిసిందే.

పంచాయతీ కార్యాలయ అటెండరు మృతి

విశాలాంధ్ర-దాచేపల్లి : పంచాయతీ కార్యాలయం అటెండరు భీమవరపు వెంకటేశ్వర్లు మృతి చెందారు. దీంతో చైర్ పర్సన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య శనివారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయం చేశారు. వైసీపీ శ్రేణులు షేక్ ఖాదర్ బాషా, షేక్ ఘున్ను బుడే పాల్గొన్నారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్ మృతిపై సీపీఐ సంతాపం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: కార్మికుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో ప్రయత్నించే వ్యక్తి శానిటరీ ఇన్స్‌పెక్టర్ రమణారావు అని సీపీఐ నాయకులు కొనియాడారు. ఈ నెల 18న మృతి చెందిన ఆయన భౌతిక కాయాన్ని పార్టీ నాయకులు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ చిలకలూరిపేట నాయకులు శనివారం సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. పూలమాలలు వేసి ఆయనతో ఉన్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యల పట్ల వేగంగా స్పందించేవారని గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, సీపీఐ పట్టణ కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు,చెరుకుపల్లి సృజన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చెంచయ్య,అంజయ్య తదితరులు ఉన్నారు.

పంచాయతీల్లో ఆదాయం పెంపుపై శిక్షణ

విశాలాంధ్ర - దాచేపల్లి : గ్రామ పంచాయతీలకు ఆదా యం పెంపుదల ఎలా అంశంపై శనివారం మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎంపీడీఓ ఉల్లంగుల వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీఓలు గీతా లలితకుమారి, భీమవరపు సాంబిరెడ్డి, వ్యవసాయాధికారి కంచర్ల వెంకటేష్, ఎంఈటీ అమరేశ్వరరావు తదితరులు మాట్లాడారు. అదేవిధంగా కుటుంబ సర్వేపై కూడా అవగాహన కల్పించారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రదర్శన, ప్రతిజ్ఞ చేశారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

రెండు చుక్కలే నిండు జీవితానికి భరోసా

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల కేంద్రమైన పెద్దకూర పాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పోలియో నిర్మూలనకై దేశవ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ఖర్చు పెట్టి అవగాహన కల్పిస్తున్నాయని. డాక్టర్ విద్య వెలుగొండ రెడ్డి ఆదిత్య అన్నారు. ఆదివారం మండలంలో పల్స్ పోలియో సెంటర్లో ఏర్పాటు చేశారని అయిదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. శనివారం ప్రాథమిక, జడ్పీ పాఠశాల పుర వీధుల్లో అవగాహన కల్పించారు. ఏఎన్ఎంలుఆశా కార్యకర్తలు పరిశుద్ధ స్వప్న, సుఫియా, విజయలక్ష్మి, ఖైరున్, నజీరున్, త్రివేణి, అనూష పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర-పెదకూరపాడు: బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగం గా మండల కేంద్రమైన పెదకూరపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాలల సంరక్షణ కమిటీలను బలోపేతం చేసే విధంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, అలా చేస్తే అలాంటి వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పెదకూరపాడు సర్పంచ్ గుడిపూడి రాజు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇమామ్బీ, మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ బీసీ సెల్ నాయకులు మృతి

విశాలాంధ్ర- పెదకూరపాడు: మండల పరిధిలోని 75తాళ్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రావులపాటి అనిల్ (38) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, స్థానిక శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులతో మాట్లాడినట్లు స్థానిక నాయకులు తెలిపారు. జిల్లా టిడిపి కార్యదర్శి అత్తిమల రమేష్ మండల టిడిపి అధ్యక్షులు వేటూరి బ్రహ్మయ్య స్థానిక నాయకులు కల్వ సుందరామిరెడ్డి జోన్నవరపు రామకోటిరెడ్డి కొల్లి వెంకటరెడ్డి జంగాల ప్రసాద్ ఎన్నో శ్రీనివాసరెడ్డి గంట నాగేశ్వరరావు కూటమి నేతలు పాల్గొనిభౌతికని సందర్శించి నివాళులర్పించారు.

కోటనెమలిపురిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర-రాజుపాలెం: కోటనెమలిపురిలో ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర మరియు మన పరిశుభ్రత-మన ఆరోగ్యం కార్యక్రమాలని నిర్వహించారు. స్వయంగా ఆయుర్వేద ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలను నాటారు. పచ్చదనం-పరిశుభ్రత ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతయ్య,రాణి, అలేఖ్య,సాంబయ్య,అచ్చమ్మ, ఆయుష్ సిబ్బంది లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నేడు సీపీఐ ఏరియా కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర- మాచర్ల : ఈ నెల 21న స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏరియా కౌన్సిల్ సమావేశం జరగనున్నట్లు ఏరియా సెక్రటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా సెక్రటరీ మారుతి వరప్రసాదరావు హాజరవుతారన్నారు. పార్టీ (సీపీఐ) ఆవిర్భవించి ఈ నెల 26కు 100 సంవత్సరాలు పూర్తి కానున్నాయన్నారు. సమావేశంలో గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, సభ్యత్వాల నమోదు, నిధి సేకరణ వంటి అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభం కాలంలో సమావేశానికి ఏరియా పరిధిలోని అన్ని మండలాల శాఖ కార్యదర్శిలు కార్మికులు హాజరు కావాలని ఆయన కోరారు.

పారదర్శకంగా సర్వేలు చేపట్టాలి

విశాలాంధ్ర-దుర్గి: సర్వేలు తప్పులతడకగా కాకుండా పారదర్శకంగా చేపట్టాలని సర్వే సిబ్బందికీ ఎంపీడీవో పి.సుగుణ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం స్వామిత్వ,ఓఎస్ఆర్ సర్వేలపై ఒక్క రోజు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మాచర్ల నియోజకవర్గ పీ4 కార్యక్రమం (సీవిఎపీ యూనిట్) కోఆర్డినేటర్ యం సాంబశివరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు పీ4 కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. ట్రైనర్ శేషగిరిరావు స్వామిత్వ, ఓఎస్ఆర్ సర్వేపై పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, ఇంజనీరింగ్, సర్వే అసిస్టెంట్లు,విఆర్వోలకు శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తమ రాజు,ఏఓ శివప్రసాద్, జీఎస్ డబ్ల్యు ఎస్ డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ పాల్గొన్నారు.

ఎస్బీఐ ఆధ్వర్యంలో అన్నదాత మహోత్సవాలు

విశాలాంధ్ర - దాచేపల్లి : దేశ వ్యాప్తంగా ఎస్బీఐ ఆధ్వర్యంలో అన్నదాత మహోత్సవాలు జరుగుతున్నాయి. ఈ నెల 8న ప్రారంభమైన ఈ కార్యక్రమాలు 23తో ముగియనున్నాయి. దీనిలో భాగంగానే ఎస్బీఐ నడికూడి శాఖ నేతృత్వంలో శుక్రవారం రాత్రి సారంగపల్లి అగ్రహారం గ్రామంలో రైతులకు బ్యాంకు రుణాలపై అవగాహన కల్పించారు. ఎస్బీఐ అమరావతి సర్కిల్ అగ్రికల్చర్ బిజినెస్ యూనిట్ డిప్యూటీ జనరల్ మేనేజరు మాణిక్యాంబ, నరసరావుపేట రీజనల్ మేనేజరు రవికుమార్, నరసరావుపేట చీఫ్ మేనేజరు పాల్, నడికూడి చీఫ్ మేనేజరు పుష్పరాజు, తుమ్మల చెరువు, రెంటచింతల మేనేజర్లు స్వామి, రాజుతో పాటు కిరణ్, ఝళినీకాంత్ తదితరులు మాట్లాడారు. వివిధ వ్యవసాయ రుణాలకు సంబంధించిన రుణాల గురించి రైతులకు మంచి అవగాహన కల్పించారు. అనంతరం 14 మంది రైతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ రాష్ట్ర అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు, ఏఐఎం పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొండవీటి కొండలరావు, స్థానిక నేతలు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అన్నదాతలను ఆకట్టుకున్నాయి.

జేడ్పీ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పెదకూరపాడు: జిల్లా పరిషత్ ఆదర్శ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి సాంబశివరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు కేక్ కట్ చేసి విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ సమాజం అయితే ప్రేమ , శాంతి నిలయం అవుతుందో ఆ సమాజం అభివృద్ధి చెందుతుదని, అందుకే మనం ఏసుక్రీస్తు వారు మనకు అందించిన ప్రేమ,శాంతి,దయ, కరుణ, సహనం వంటివాటిని అనుసరిస్తూ కుల మతాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని అన్నారు. ఉపాధ్యాయులు రాధాకృష్ణ, సాంబశివరావు, సుధాకర్, న్యామతుల్లా, అనిత, కవితలతో పాటు స్థానిక సిబ్బంది తల్లి దండ్రులు పాల్గొన్నారు.

రైతు శాస్త్రవేత్తల సమ్మేళనం

విశాలాంధ్ర-యడ్లపాడు: నరసరావుపేట ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ నేతృత్వంలో శనివారం జగ్గాపురంలోని పోపూరి వారి కళ్యాణ మండపంలో రైతు సదస్సు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రావేప్ విద్యార్థినిలు తమ పరిశోధనలను ప్రదర్శించారు. వ్యవసాయ రంగాన్ని అనుబంధ రంగాలతో జోడించి వాణిజ్యపరంగా ముందుకు పోతే లాభసాటిగా వుంటుందని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్ జి శివ నారాయణ వివరించారు. సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ హరిప్రసాద్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రాంతీయ లాం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా క్షేత్రం సహ సంచాలకులు డాక్టర్ ఎన్విఎస్ దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి శ్రీలత,డాక్టర్ ఉష, ఉద్యానవన శాఖ మాజీ డైరెక్టర్ పోపూరి శివరామకృష్ణ, గ్రామస్తులు ముద్దన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రతలో బద్దకం వద్దు: నాయక్

విశాలాంధ్ర - నరసరావుపేట : వసతి గృహ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత విషయంలో బద్దకాన్ని విడనాడాలని రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కార్యదర్శి ఎం.ఎం నాయక్ కోరారు. స్థానిక పెద్ద తురకపాలెం గిరిజన సంక్షేమ వసతి గృహంలో శనివారం నిర్వహించిన పాఠశాల ముస్తాబు ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ వసతి గృహాల సొసైటీ కార్యదర్శి గౌతమి, జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా లతో కలిసి ఎం.ఎం నాయక్ పాల్గొన్నారు.సమావేశంలో ఎం. ఎం నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో వ్యక్తిగత పరిశుభ్రత సైతం అంతే ముఖ్యమన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ముస్తాబు కార్యక్రమం అవసరం రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా నిర్వహిస్తోందన్నారు. పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటామని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువు మీద శ్రద్ధ పెట్టగలమని గిరిజన సంక్షేమ వసతి గృహాల సొసైటీ కార్యదర్శి గౌతమి అన్నారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ వసతి గృహంలో నేర్చుకున్న మంచి అలవాట్లు జీవితాంతం కొనసాగాలన్నారు. ప్రస్తుతం విద్యార్థులందరిలో వ్యక్తిగత పరిశుభ్రతను ప్రోత్సహిస్తూ, పర్యవేక్షించేందుకు ఐదు మంది లీడర్లను ఎంపిక చేయడం జరిగిందని, భవిష్యత్తులో లీడర్ల అవసరం లేని విధంగా విద్యార్థినులు పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.విద్యార్థినులతో వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించి, అద్దాలను బహుకరించారు.

శాంతి కాలనీలో అన్నదానం

విశాలాంధ్ర-పెదకూరపాడు: ప్రతి ఒక్కరు రోజంతా శ్రమించేది అన్నం కోసమేనని, అన్నదానం చేసిన కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు ఉంటాయని జన చైతన్య సమితి(జెసిఎస్) స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడుకు చెందిన బోరుగడ్డ కళ్యాణి ఇంటి వద్ద జరిగిన కార్యక్రమంలో భోజనం మిగిలినట్లు పమిడిపల్లి శ్రీనివాసరావు జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ టీమ్‌కు తెలిపారు. మిగిలిన భోజనాన్ని సేకరించి మండలంలోని 75 తాళ్లురు శాంతి కాలనీలో జెసిఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ఆహార వృధా చేయవద్దని మిగిలి ఉంటే సమాచారం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో జెసిఎస్ సంస్థ ప్రతినిధులు బెజ్జం నాగేశ్వరరావు,దాసరి విజయ్ బెన్నిబాబు,కాలనీ పెద్దలు కిన్నెర అంజయ్య, గంధం వీర్లంక తదితరులు ఉన్నారు.

కమనీయం.. శ్రీనివాసుని కళ్యాణం

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: తితిదే వారిచే ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం జరిగిన దేవదేవుని కళ్యాణం నభూతో నభవిష్యత్ అన్న సంధాన జరిగింది. గోవిందా.. గోవిందా.. అంటూ భక్తుల గోవిందనామ స్మరణతో పిడుగురాళ్ల పట్టణం తిరుమల శోభను సంతరించుకుంది. తిరుమల నుంచి ఉత్సవ విగ్రహాలు, పండితులు, అన్నమయ్య కీర్తనల గాయకులు తరలివచ్చారు. భారీ వేదిక పై తిరుమల ఆలయ అకృతులతో కల్యాణ వేదిక సిద్ధం చేశారు. వేద పండితుల మంత్రోచ్చరణలమధ్య ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, సతీమణి నాగమణి పీటలపై ఆశీనులై తిరుమలేశుని కల్యాణాన్ని కనులవిందుగా జరిపించారు. నియోజకవర్గంలో పలు గ్రామాలు, పట్టణాలు నుంచి వేలాదిగా భక్తులు స్వామి వారి కల్యాణాన్ని చూసేందుకు తరలివచ్చారు. పోలీసులు, పార్టీ నాయకులు, వాలంటీర్లు సేవలందించారు. వేడుకలకు నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, తితిదే బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి, నన్నూరి నర్సిరెడ్డి, కలెక్టర్ కృతిక శుక్లా, ఎస్పీ బి కృష్ణారావు, డిఆర్ఓ మురళి, ఆర్డిఓ మురళీకృష్ణ, డిఎస్పీ జగదీష్ తోపాటు పలువురు జిల్లా, డివిజన్ అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. కళ్యాణ వేడుకలు సందర్భంగా పిడుగురాళ్ల ప్రధాన వీధులు విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా వెలుగొందాయి.

ఏఐవైఎఫ్ నాయకుడు సుభానికి ఘన సన్మానం



విశాలాంధ్ర-చిలకలూరిపేట: వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ డెమొక్రటిక్ యూత్ ఆధ్వర్యంలో రష్యాలో జరిగిన అంతర్జాతీయ సమావేశాలకు భారతదేశ ప్రతినిధిగా హాజరై తిరిగి వచ్చిన ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీపీఐ నాయకులు షేక్ సుభానిని చిలకలూరిపేటలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని ఓల్డ్ గన్ని యువజన విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యదర్శి షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ, భారతదేశం మొత్తం మీద సీపీఐ తరఫున కేవలం ఇద్దరికే రష్యా సమావేశాలకు వెళ్లే అవకాశం దక్కిందని, అందులో మన రాష్ట్రం నుండి, ముఖ్యంగా చిలకలూరిపేట ప్రాంతానికి చెందిన సుభాని ఎంపిక కావడం గర్వకారణమని కొనియాడారు. చిన్న వయసులోనే అంతర్జాతీయ వేదికపై భారత యువత గళాన్ని వినిపించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.సుభానిని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అడ్వకేట్ జిలాని, ఓల్డ్ గన్ని యూత్ అధ్యక్షుడు షేక్ నాసర్వలి, శేషారెడ్డి, సైదా వలి, ఖాదర్ వలీ, అల్లాబక్షు తదితరులు పాల్గొని సుభానికి అభినందనలు తెలియజేశారు.